# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

15 ANNIVERSARY

హైదరాబాద్
9-4-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:15
సంచిక: 4

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


25 ఏళ్లు పూర్తిచేసుకున్న

## పార్టీ బిఆర్ఎస్




టిడిపి తరవాత తమదే సీనియర్ పార్టీ

ఏడాది పాటు పార్టీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు

ప్రధాన ప్రతిపక్ష పాత్రను బాధ్యతగా పోషిస్తున్నాం

సెంట్రల్ వర్సిటీ భూములపై విద్యార్థులే పోరాడారు

కెసిఆర్‌పై కేసులు ఎలా పెటాలన్న ఆలోచనలో ప్రభుత్వం

మీడియా చిట్‌చాట్‌లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్


హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): తెలుగునాట విజయవంతంగా 25 ఏండ్లు పూర్తి చేసుకున్న రెండు పార్టీలు బీఆర్ఎస్, టీ–డీపీ మాత్రమే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. అందుకే ఏడాది పాటు సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు నిర్వహిస్తామని కేటీఆర్ తెలిపారు.

- మిగతా 2వ పేజీలో

## 'రేవంత్, కేటీఆర్ జాన్ జబ్బలు'



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లపై మరోసారి మండిపడ్డారు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, ఎంపీ బండి సంజయ్.' రేవంత్ రెడ్డి, కేటీఆర్ జాన్ జబ్బలు. ఇద్దరూ కలిసే రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు. కేటీఆర్ జైలుకు వెళ్లకుండా కాపాడుతున్నదే రేవంతే. చెన్నై డీలిమిటేషన్ మీటింగ్ కు ఇద్దరూ కలిసే వెళ్లారు. హైదరాబాద్‌లో త్వరలో జరగబోయే మీటింగ్‌ను ఇద్దరూ కలిసే ప్లాన్ చేస్తున్నరు. ఆ ఇద్దరూ కలిసే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎంపీలతో ఓటేయించారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇద్దరూ కలిసే మజ్లిస్ ను గెలిపించేందుకు సిద్ధమయ్యారు.



దిల్‌సుఖ్ నగర్ బాంబ్ బ్లాస్ట్ కేసులో

## సంచలన తీర్పు

బాంబు పేలుళ్ల ముష్కరులకు ఉరి ఖరారు

ఎన్ఐ కోర్టు తీర్పును సమర్థించిన హైకోర్టు

అప్పీల్‌ను తిరస్కరిస్తూ..ఉరిశిక్ష వేసిన హైకోర్టు

హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్): దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిల్‌సుఖ్‌నగర్ బాంబు బ్లాస్ట్ కేసులో తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పునిచ్చింది. ఈ కేసులో నిందితులను దోషులుగా నిర్ధారించిన హైకోర్టు.. వారు వేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఈ కేసులో ప్రమేయం ఉన్న ఐదుగురు దోషులకు ఉరిశిక్ష విధిస్తూ తీర్పును వెల్లడించింది. ట్రయల్ కోర్ట్ ఇచ్చిన తీర్పును జస్టిస్ లక్ష్మణ్, జస్టిస్ శ్రీసుధతో కూడిన ధర్మాసనం ధర్మాసనం సమర్థించింది. అలాగే ఉరిశిక్షను ఖరారు చేసింది. సుమారు 45 రోజుల పాటు హైకోర్టు సుదీర్ఘంగా విచారణను జరిపింది. 2016 డిసెంబర్ 13న ఐదుగురు నిందితులను దోషులుగా గుర్తించి ఉరిశిక్ష విధిస్తూ ఎన్ఐఏ కోర్టు తీర్పు ఇచ్చింది.

- మిగతా 2వ పేజీలో

## పటేల్ సిద్ధాంతానికి.. ఆర్ఎస్ భావజాలం వ్యతిరేకం





జాతీయ నేతలపై బిజెపి, ఆర్ఎస్ఎస్‌ల కుట్రలు

మతపరమైన విభజనతో సమస్యలు పక్కదారి

పటేల్, నెహ్రూ సాన్నిహిత్యం గురించి వారికేం తెలుసు

కాంగ్రెస్ కార్యవర్గ భేటీలో ఖర్గే అధ్యక్షోపన్యాసం

అహ్మదాబాద్, (క్రైమ్ మిర్రర్): సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ సిద్ధాంతం ఆర్ఎస్ఎస్ భావజాలానికి భిన్నమైనదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పష్టం చేశారు. స్వాతంత్ర్యోద్యమంలో 'ఏమాత్రం పాత్ర లేని' సంస్థ పటేల్ వారసత్వం గురించి చెప్పుకోవడం హాస్యాస్పదం అని ఖర్గే అన్నారు.

- మిగతా 2వ పేజీలో



## రాష్ట్రానికి జగన్ రాక

భారీ బందోబస్తుతో టెన్షన్

మిగతా 2లో



## తమిళనాడు గవర్నర్ తీరుపై సుప్రీం ఆగ్రహం

బిల్లులు తొక్కి పెట్టడం పట్ల తీవ్ర అసహనం

బిల్లులన్నీ ఆమోదం పొందినట్లుగా ప్రకటన

తమిళనాడు ప్రభుత్వానికి పెద్ద

రోజుకు 48 స్లాట్లు...

## 5 వాకిన్స్

రిజిస్ట్రేషన్ల శాఖలో రేపటి నుంచి ప్రయోగాత్మకంగా స్లాట్ బుకింగ్ విధానం

22 కార్యాలయాల్లో పైలట్ ప్రాజెక్టు అమలు

కుత్బుల్లాపూర్‌లో రద్దీ దృష్ట్యా 144 స్లాట్లు.. అదనంగా ఇద్దరు సబ్ రిజిస్ట్రార్ల నియామకం

చంపాపేట-సరూర్‌నగర్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల పరిధి విలీనం

సేల్‌డీడ్ దస్తావేజులు క్రయవిక్రయదారులే తయారు చేసుకునేలా వెబ్‌సైట్‌లో ప్రత్యేక మాడ్యూల్

డబుల్ రిజిస్ట్రేషన్లకు చట్ట సవరణతో చెక్ పెట్టాలని ప్రభుత్వ నిర్ణయం



హైదరాబాద్: స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో కీలక సంస్కరణకు సమయం ఆసన్నమైంది.

మిగతా 2లో



మిగతా 2లో

## శరవేగంగా భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు

71శాతం పనులు పూర్తి కావచ్చాయి

కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి

విజయనగరం, (క్రైమ్ మిర్రర్): భోగాపురం ఎయిర్ పోర్ట్ త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకుని రావడమే తమ లక్ష్యమని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఎయిర్‌పోర్టు పనులు త్వరలో పూర్తి చేస్తామని వెల్లడించారు.

వలంటీర్లను మోసం చేసిన

## జగన్ ప్రభుత్వం

వారికి సంబంధించి అధికారిక ఉత్తర్వులు లేవు

జీతభత్యాల విసయంలోనూ స్పష్టత లేదు

గంజాయి సాగు చేయొద్దని గిరిజనులకు పవన్ హితవు



అరకు,(క్రైమ్ మిర్రర్): ాలంటీర్లకు ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా వేతనాలు పెంచడంపై మొదటి క్యాబినెట్ సమావేశంలోనే చర్చించామనిడిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు.

- మిగతా 2,9 వ పేజీలో

### ప్రమాదం ఇంత తీవ్రంగా ఉందనుకోలేదు

అకీరా బర్త్‌డే రోజే ఇలా జరగడం విచారకరం

కుమారుడికి గాయాలపై పవన్ వెల్లడి




# దిల్‌సుఖ్ నగర్ బాంబ్ బ్లాస్ట్ కేసులో సంచలన తీర్పు

(మొదటి పేజీ తరువాయి)

అయితే ఎన్ఐఏ కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టులో నిందితులు సవాల్ చేశారు. విచారణ జరిపిన ధర్మాసనం.. తీర్పును రిజర్వ్ చేసింది. మంగళవారం తీర్పును వెల్లడించింది. బాంబ్ బ్లాస్ట్‌లో వీరి కుట్రను గుర్తించి దోషులుగా తేల్చింది. ఈ ఐదుగురికి ఉరిశిక్ష ఖరారు చేస్తూ హైకోర్టు ధర్మాసనం తీర్పును వెల్లడించింది. పేలుళ్లకు పాల్పడ్డ ఐదుగురికి ఉరి శిక్ష సరైనదేనని సంచలన తీర్పునిచ్చింది. 2013లో దిల్‌సుఖ్‌నగర్‌లో పేలుళ్లు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ పేలుళ్లలో 18 మంది మృతి చెందగా, 130 మందికి గాయాలు అయ్యాయి. ఈ విషాద ఘటన నగర ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. 2016లో ఫాస్ట్‌ట్రాక్‌కోర్టు యాసిన్ భత్కల్ సహా ఐదుగురికి ఉరిశిక్ష విధించింది. అయితే కింది కోర్టు తీర్పుపై ముద్దాయిలు హైకోర్టును ఆశ్రయించారు. ప్రధాన నిందితుడు రియాజ్‌భత్కల్ ఇప్పటికి పరారీలో ఉన్నాడు. ఈ జంట పేలుళ్లకు ప్రధాన కారకుడైన యాసిన్ భత్కల్ అని పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. 2013 ఫిబ్రవరి 21న దిల్‌సుఖ్‌నగర్‌లోని బస్టాపులో, మిర్చిపాయింట్ వద్ద జరిగిన జంట పేలుళ్లలో 18 మంది మృతి చెందగా, 131 మంది గాయపడ్డారు. ఉరిశిక్ష పడిన నిందితుల్లో అసదుల్లా అక్తర్ అలియాస్ హడ్డి, జియా ఉర్ రహమాన్ అలియాస్ వఘాస్ అలియాస్ నబీల్ అహమ్మద్, మహ్మద్ తహసీన్ అక్తర్ అలియాస్ హసన్ అలియాస్ మోను, యాసిన్ భత్కల్ అలియాస్ షారూఖ్, అజాజ్ షేక్ అలియాస్ సమర్ ఆర్మాన్ తుండె అలియాస్ సాగర్ అలియాస్ ఇజాజ్ సయ్యద్ షేక్ ఉన్నారు. అనంతరం ఉరిశిక్ష ధ్రువీకరణ నిమిత్తం ఎన్ఐఏ కోర్టు తీర్పును హైకోర్టుకు నివేదించింది. దీంతోపాటు ఐదుగురు నిందితులు కింది కోర్టు తీర్పును రద్దు చేయాలని కోరుతూ అప్పీళ్లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ పి.శ్రీసుధలతో కూడిన ధర్మాసనం సుమారు 45 రోజులపాటు సుదీర్ఘ విచారణ జరిపి తీర్పు వాయిదా వేసింది. నేడు ఎన్ఐఏ కోర్టు తీర్పును సమర్థిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

# పటేల్ సిద్ధాంతానికి.. ఆర్ఎస్ భావజాలం వ్యతిరేకం

బిజెపి, ఆర్ఎస్ఎస్ జాతీయ హీరోలకు వ్యతిరేకంగా 'పక్కా కుట్ర' సాగించాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మంగళవారం ఆరోపించారు. అహ్మదాబాద్‌లోని సర్దార్ పటేల్ మెమోరియల్‌లో విస్తృత కాంగ్రెస్ కార్యవర్గం (సిడబ్లుసి) సమావేశంలో ఖర్గే ప్రారంభోపన్యాసం చేస్తూ, ఇప్పుడు మతపరమైన విభజనకు పాల్పడడం ద్వారా దేశంలోని మౌలిక సమస్యల నుంచి దృష్టి మళ్లిస్తున్నారని ఆరోపించారు. నెహ్రూ-పటేల్ మధ్య నిత్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగేవి. అన్ని విషయాలపై నెహ్రూ ఆయన సలహాలు తీసుకునే వారు. పటేల్ అంటే ఆయనకు అమితమైన గౌరవం. ఏదైనా సలహా తీసుకోవాల్సి వస్తే స్వయంగా నెహ్రూనే పటేల్ ఇంటికి వెళ్లేవారు. పటేల్ సౌలభ్యం దృష్టి ఉంచుకుని సీడబ్ల్యూసీ సమావేశాలు ఆయన ఇంట్లోనే నిర్వహించేవారు. అలాంటి గొప్ప నాయకులపై భాజపా- ఆర్ఎస్ఎస్ కలిసి కుట్ర చేస్తున్నాయని ఖర్గే ఆరోపించారు. మరొక వైపు స్వల్ప జనాధిపత్యం దేశ వనరులను గుప్పిటలోకి తీసుకోవడం ద్వారా ప్రభుత్వాన్ని నియంత్రించే పథంలో సాగుతోందని ఆయన పేర్కొన్నారు. సర్దార్ పటేల్‌ను ఖర్గే ఉటంకిస్తూ, సంస్థాగత బలం ప్రధానమైనదేనని, సంస్థ లేకుండా కేవలం సంఖ్యాబలం అర్థరహితం అని అన్నారు. గత అనేక సంవత్సరాలుగా జాతీయ హీరోలు పలువురి విషయమై పక్కా కుట్ర సాగిస్తున్నారని ఆయన ఆరోపించారు. 'గడచిన 140 సంవత్సరాలుగా దేశానికి సేవ చేసిన, దేశం కోసం పోరాడిన మహోన్నత చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఒక వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. తమ విజయాలుగా చూపేందుకు ఏమీ లేనివారే ఈ పని చేస్తున్నారని ఖర్గే విమర్శించారు. బిజెపి, ఆర్ఎస్ఎస్‌పై ఖర్గే విరుచుకుపడుతూ, స్వాతంత్ర్యోద్యమంలో తమ కృషిగా చూపేందుకు వారికి ఏమీ లేదని ఆయన అన్నారు. సర్దార్ పటేల్, పండిత్ నెహ్రూ మధ్య సంబంధాన్ని ఆ దిగ్గజాలకు ఒకరంటే ఒకరికి పడదనేలా చూపేందుకు అవి కుట్ర పన్నాయి. వారు ఒక నాణానికి రెండు వైపుల వారనేది వాస్తవం. వారి మధ్య సుహృద్భావపూర్వక సంబంధాలు ఉన్నాయనేందుకు దాఖలాలుగా అనేక ఘటనలు, పత్రాలు ఉన్నాయని ఖర్గే స్పష్టం చేశారు. 'వారిద్దరి మధ్య దాదాపు రోజూ ఉత్తరప్రత్యుత్తరాలు సాగుతుండేవి. నెహ్రూజీ అన్ని విషయాలపై ఆయన సలహా తీసుకుంటుండేవారు.

## శరవేగంగా భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు

మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. ఇప్పటి వరకు 71 శాతం పనులు అయ్యాయని తెలిపారు. మట్టి పనులు వందశాతం, రన్ వే 97శాతం, ట్యాక్సీ వే 92శాతం,-టెర్మినల్ బిల్డింగ్ 60 శాతం, ఏటిసి 72 శాతం, ఇతర బిల్డింగ్స్ 43 శాతం చేశామని చెప్పారు. ఎయిర్ పోర్ట్‌కు యాక్సిస్ రోడ్లు కూడా 37 శాతం పూర్తయ్యాయని చెప్పారు. తొమ్మిది నెలల్లో 29 శాతం నుంచి 71 శాతానికి తీసుకు వచ్చామన్నారు. త్వరలో దేశవ్యాప్తంగా మూడు గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు అందుబాటులోకి రానున్నాయని.. అందులో భోగాపురం ఒకటి కావటం గర్వకారణమని చెప్పుకొచ్చారు. త్వరలో తాజ్ సంస్థ హోటల్ నిర్మాణం చేయనుందని తెలిపారు. 3.8 కిలోమీటర్ల మేర పెద్ద రన్ వే నిర్మాణం భోగాపురంలో జరుగుతోందన్నారు. ఎయిర్ పోర్ట్ పనులు సంతృప్తిగా ఉన్నాయని అన్నారు. గత ప్రభుత్వ విధానాల వల్ల ఇప్పుడు సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. తిరుమల వెంకటేశ్వర స్వామివారి ఆలయంపై ఇటీవల

ఎగిరిన విమానాలు తమ శాఖకకు చెందినవి కాదని.. ఆ విమానాలు రక్షణ శాఖకు చెందినవన్నారు. వారితో సంప్రదించి మరోసారి ఆలా జరగకుండా చేస్తామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.కాగా.. భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు శరవేగంగా సాగుతున్నాయి. భోగాపురం ఎయిర్‌పోర్టుకు అల్లూరి సీతారామరాజు అని నామాకరణం చేశారు. జీఎమ్మార్ సంస్థ మొదటి విడత కింద రూ.4,650 కోట్లతో భోగాపురం విమానాశ్రయ పనులు చేపట్టింది.

# 25 ఏళ్లు పూర్తిచేసుకున్న పార్టీ బిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్ చాట్ చేశారు. వరంగల్ ఎల్కతుర్తిలో ఎలాంటి ట్రాఫిక్ లేకుండా.. ప్రజలకు ఇబ్బంది కాని ప్రాంతంలో సభ నిర్వహణ జరుగుతుంది. 1200 ఎకరాల్లో పార్కింగ్‌తో పాటు- సభ ఏర్పాట్లు అన్ని ఘనంగా జరుగుతున్నాయి. ఆర్టీసీ ద్వారా 3000 బస్సుల కోసం విజ్ఞప్తి చేశాను.. ఆర్టీసీ సూత్రప్రాయంగా అంగీకరించింది. 27వ తేదీ ఆదివారం కావడం విద్యార్థులకు సెలవులు ఉండటం ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలగవు అని కేటీఆర్ పేర్కొన్నారు. మా పార్టీ చరిత్రలో ఈ సమావేశం ఒక పెద్ద మీటింగ్ అవుతుంది. బహిరంగ సభ తర్వాత విద్యార్థి , కార్యకర్తల సభ్యత్వ నమోదు చేస్తాం. సభ్యత్వ నమోదు పూర్తిగా డిజిటల్ పద్ధతిలో జరుగుతుంది. సభ్యత్వ నమోదు తర్వాత అధ్యక్ష ఎన్నిక జరుగుతుంది.రాష్ట్ర కమిటీలతో పాటు జిల్లా కమిటీలను ఇతర కమిటీలను వేసుకుంటాం. ఆ తర్వాత జిల్లాల వారీగా కార్యకర్తల శిక్షణ సమావేశాలు ఉంటాయి. ప్రతినెల ఒక్కొక్క కార్యక్రమాన్ని నిర్వహించేలా 12 నెలలపాటు- కొనసాగేలా ప్రణాళికను సిద్ధం చేస్తున్నాం. ప్రభుత్వం గతంలో మా పార్టీ సమావేశాలకు అనుమతులు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టింది. ఈ బహిరంగ సభకు కూడా అనుమతులు ఇవ్వకుంటే కోర్టును ఆశ్రయించి అనుమతి పొందుతాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.రాష్ట్రంలో నెగెటివ్ పాలసీలు, నెగెటివ్ పాలిటిక్స్ నడుస్తున్నాయి. మాజీ సర్పంచ్ నుంచి మాజీ సీఎం వరకు కేసులెలా పెట్టాలని చూస్తున్నారు. ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంలో మేం లేము. హెచ్‌సీయూ విద్యార్థులపై కేసుల ఉపసంహరణ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. కేసుల ఉపసంహరణ సరిపోదు.. జంతువధ కారకులపై కేసులు పెట్టాలి. సోషల్ మీడియాలో మాపై ఎదురుదాడి చేయిస్తున్నారు. భారీగా ఖర్చు చేసి టూల్ కిట్ సాయంతో ఎదురుదాడికి పాల్పడుతున్నారు. బీసీ రిజర్వేషన్లు అసాధ్యమనే కాంగ్రెస్ దీక్షకు రాహుల్ గాంధీ వెళ్లలేదు అని కేటీఆర్ గుర్తు చేశారు. రెండు జాతీయ పార్టీల జుట్టు ఢిల్లీ చేతుల్లోనే ఉంటుంది. ఒకరు చెప్పులు మోస్తే.. ఇంకొకరు బ్యాగులను మోస్తున్నారు. 16, 17 నెలలైనా మంత్రివర్గాన్ని విస్తరించుకునే పరిస్థితి లేదు. ఇన్నిసార్లు ఢిల్లీ వెళ్లినా ఒక్క రూపాయి కూడా రాలేదు. మీనాక్షి నటరాజన్ సచివాలయంలో సమీక్షలు చేస్తున్నారు. రేవంత్ విఫల సీఎం కాబట్టే కాంగ్రెస్ హైకమాండ్ జోక్యం చేసుకుంటుంది. నాకు దక్కనిది ఎవరికీ దక్కకూడదని రేవంత్ ఆలోచిస్తున్నారు. కంచ గచ్చిబౌలి భూముల వెనుక వేల కోట్ల బాగోతం ఉంది. కంచ గచ్చిబౌలి భూముల వెనుక బీజేపీ ఎంపీ కూడా ఉన్నారు. వేల కోట్ల రూపాయాల బాగోతం 2,3 రోజుల్లో చెబుతా. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ బీజేపీ ఉమ్మడి ముఖ్యమంత్రి. దేశంలోని పవర్ ఫుల్ సీఎంల్లో రేవంత్ నంబర్ వన్‌గా ఉండాలని కేటీఆర్ అన్నారు. గోదావరి, కృష్ణా జలాల్లో విచ్చలవిడి జలదోపిడీ జరుగుతోంది. భూకంపం, భారీ వరద వచ్చినా మేడిగడ్డ చెక్కు చెదరలేదు. కేసీఆర్‌పై కోపంతో నీళ్లు వదిలేశారు.. పంటలు ఎండుతున్నాయి. ఆదిత్యనాథ్ దాస్‌ను సలహాదారుగా పెట్టు-కున్నారు. ఆదిత్యనాథ్ దాస్ గతంలో ఏపీ తరపున వాదించారు. ఆదిత్యనాథ్ దాస్ నియామకం ఏపీ ప్రయోజనాల కోసమా..? ఏపీ, చంద్రబాబు కోసమే ఆదిత్యనాథ్‌ను నియమించారా..? కృష్ణాలో అన్ని జలాశయాలు నిండాయి. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే పంటలు ఎండుతున్నాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. అనుమతి కోసం మార్చ్ 25 న పోలీసులకు రిక్వెస్ట్ చేశాము.. తొందరగా అనుమతి ఇవ్వండని నిన్న నేను డీజీపీ తో కూడా మాట్లాడాను.. 3000 బస్సుల కోసం సజ్జనార్ ను అడిగామని తెలిపారు. మా పార్టీ చరిత్రలో ఇది మరో పెద్ద మీటింగ్ అవుతుంది.. రాబోయే సంవత్సరం పాటు- ప్రోగ్రాంలు చేస్తున్నాం.. కమిటీ-లు వేయడం, మెంబెర్ షిప్ లాంటివి వెంటనే మొదలు పెడతాం.. అధ్యక్ష ఎన్నిక పెండింగ్ లో ఉంది.. అందుకోసం గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర కమిటీలు వేస్తున్నాం.. జిల్లా పార్టీ కార్యాలయాల్లో 6 నెలల పాటు- ప్రోగ్రాంలు చేస్తాం.. జూన్, జులై లో స్థానిక సంస్థల ఎన్నికలు పెడతారు అనుకుంటున్నాము.. మేము రెడీగా ఉన్నాం.. కేంద్రం పెట్రోలియం చార్జీలు పెంచిన దానిపై కొట్లాడతాం.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కేసుల్లో ఇరికించడం గురించే రేవంత్ రెడ్డి ఆలోచిస్తున్నాడు.

# రాప్తాడుకు జగన్ రాక

(మొదటి పేజీ తరువాయి)

**అనంతపురం,(క్రైమ్ మిర్రర్):** రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ కార్యకర్తలు రెచ్చిపోయారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా హెలికాప్టర్ వైపు దూసుకుని వచ్చారు. రామగిరి మండలం పాపిరెడ్డిపల్లికి చెందిన వైసీపీ కార్యకర్త లింగమయ్య ఇటీవల హత్యకు గురయ్యారు. అయితే బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు జగన్ మంగళవారం పాపిరెడ్డిపల్లికి వచ్చారు. ముందుగా ఆయన కుంటిమద్ది గ్రామంలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్ద దిగారు. ఈ సందర్భంగా వైసీపీ శ్రేణులు వీరంగం సృష్టించారు. పోలీసులు అడ్డుకుంటున్నా ఆగకుండా ఒక్కసారిగా హెలికాప్టర్ వైపు దూసుకెళ్లారు. అడ్డుకోబోయిన సీఐపైనా దాడికి తెగబడ్డారు. అనంతరం హెలికాప్టర్‌పై పడి విండ్ షీల్డ్ పగలకొట్టారు. ఫ్యాన్ పార్టీ శ్రేణులు పెద్దఎత్తున పడిపోవడంతో పైలట్ అలర్ట్ అయ్యారు. వైసీపీ కార్యకర్తల నుంచి కాపాడుకునేందుకు పైలట్ వెంటనే టేక్ ఆఫ్ చేశారు. అక్కడ్నుంచి నేరుగా బెంగళూరు వెళ్లిపోయారు. దీంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం జగన్ రోడ్డుమార్గాన బెంగళూరుకు బయలుదేరారు. ఇకపోతే రాప్తాడు నియోజకవర్గంలో కాకరేపుతోంది.. లింగమయ్య హత్య ఈ ఘటన రాప్తాడు నియోజకవర్గంలో పొలిటికల్ హీట్‌ను పెంచింది.. ఈ హత్యపై రాజకీయ విమర్శలు లేకపోలేదు. నిందితులు రాప్తాడు ఎమ్మెల్యే, మాజీ మంత్రి పరిటాల సునీత దగ్గరి బంధువులు అనే ఆరోపణలు చేస్తున్నారు వైసీపీ నేతలు.. అందుకే లింగమయ్య అంత్యక్రియలకు ఎవరినీ అనుమతించకుండా పోలీసులను పెట్టారని మండిపడ్డారు.. మరోవైపు.. బాధిత కుటుంబ సభ్యులను ఫోన్‌లో పరామర్శించి ధైర్యం చెప్పిన వైఎస్ జగన్.. నేరుగా వారి ఇంటికే వెళ్లి పరామర్శించారు.. జగన్ పర్యటనను టీ-డీపీ శ్రేణులు.. లేదా కూటమికి చెందిన పార్టీల శ్రేణులు అడ్డుకునే అవకాశం ఉందనే ప్రచారం నేపథ్యంలో.. భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు పోలీసులు.. మొత్తంగా వైఎస్ జగన్ పర్యటన.. రాప్తాడు నియోజకవర్గంలో టెన్షన్ వాతావరణాన్ని సృష్టిస్తోంది..

# తమిళనాడు గవర్నర్ తీరుపై సుప్రీం ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** తమిళనాడు శాసనసభ పంపిన పది బిల్లులను గవర్నర్ రిజర్వ్‌లో పెట్టుకోవడం అక్రమం అని, న్యాయ వ్యతిరేకమైందని, అందుకే ఆ చర్యలను పక్కన పెడుతున్నామని, ఆ బిల్లులను గవర్నర్‌కు సమర్పించిన నాటి నుంచి వాటికి క్లియరెన్స్ దక్కినట్లు సుప్రీంకోర్టు ప్రకటించింది. తమ బిల్లులకు గవర్నర్ అనుమతి ఇవ్వడం లేదని తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన పిటీషన్‌పై కోర్టు తాజా ఆదేశాలు జారీ చేసింది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో గవర్నర్ల చాలా చురుకుగా పనిచేయాలని కోర్టు పేర్కొన్నది. ఓ స్నేహితుడిగా, మార్గదర్శిగా, తత్వవేత్తగా గవర్నర్ పనిచేయాలని కోర్టు సూచించింది. రాజకీయ ప్రేరణతో ఆయన పనిచేయరాదు అని ధర్మాసనం తెలిపింది. సమస్యలు పరిష్కరించడంలో గవర్నర్ ఓ దూతలా ఉండాలని, ఓ ఉత్ప్రేరకంగా పనిచేయాలని కోర్టు చెప్పింది. రాజ్యాంగ విలువల్ని గవర్నర్లు రక్షించాలని 2020 నుంచి 2023 వరకు సుమారు 12 బిల్లలను తమిళనాడు అసెంబ్లీ.. గవర్నర్ అనుమతి కోసం పంపింది. కానీ గవర్నర్ ఆ బిల్లులను నిరవధికంగా వాయిదా వేశారు. దీంతో ఆ బిల్లుల అనుమతి కోరుతూ తమిళనాడు సర్కారు సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే 2023 నవంబర్‌లో రెండు బిల్లులను రాష్ట్రపతి ఆమోదం కోసం పంపగా, మరో 10 బిల్లులు గవర్నర్ వద్దే ఉండిపోయాయి. అయితే కొన్ని రోజుల వ్యవధిల్లో మళ్లీ ఆ పది బిల్లులను రాష్ట్ర శాసనసభలో పాస్ చేయించారు.

# రోజుకు 48 స్లాట్లు... 5 వాకిన్స్

ఈనెల 10 నుంచి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ ద్వారా రిజిస్ట్రేషన్లు చేసుకునే కార్యక్రమం అమల్లోకి రానుంది. ఇప్పటివరకు స్లాట్ బుకింగ్ ద్వారా కూడా రిజిస్ట్రేషన్లు చేసుకునే అవకాశమున్నప్పటికీ ఎక్కువ మంది మాన్యువల్‌గానే చేసుకునేవారు. అయితే, గురువారం నుంచి రాష్ట్రంలోని 22 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని పైలట్ ప్రాతిపదికన అమలు చేయనున్నారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తయ్యాయని, ఈనెల 10 నుంచి ఆజంపురా, చిక్కడపల్లి, సదాశివపేట, కుత్బుల్లాపూర్, వల్లభ్‌నగర్, శంషాబాద్, సరూర్‌నగర్, చంపాపేట, రామగుండం, కూసుమంచి, జగిత్యాల, నిర్మల్, వరంగల్ ఫోర్ట్, వరంగల్ రూరల్, కొత్తగూడెం, ఆర్మూర్, భువనగిరి, చౌటుప్పల్, నాగర్‌కర్నూల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల (ఎస్ఆర్‌వో)తోపాటు ఖమ్మం, మేడ్చల్, మహబూబ్‌నగర్ ఆర్‌వో కార్యాలయాల్లో ఈ విధానాన్ని ప్రారంభించనున్నట్టు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు.

**స్లాట్‌తో పాటు వాకిన్ కూడా..**

పైలట్‌గా ప్రారంభించనున్న స్లాట్ బుకింగ్ రిజిస్ట్రేషన్ల కోసం స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ అన్ని ఏర్పాట్లు చేసింది. రిజిస్ట్రేషన్ లావాదేవీల రద్దీని తగ్గించేలా ఒక్క రోజులో పనివేళలను 48 స్లాట్లుగా విభజించారు. స్లాట్ బుకింగ్ కోసం %తీవస్త్రఅర్‌త్ఝ–అశీఢ్‌.వశ్రీఖఅస్త్ఝుఅఝ.స్త్రశీజ.ఱ% అనే వెబ్‌సైట్ ద్వారా క్రయవిక్రయదారులు తమ అనుకూలమైన తేదీ, సమయంలో స్లాట్ బుక్ చేసుకునే అవకాశం కల్పించనున్నారు. ఆ మేరకు స్లాట్ సమయానికి సదరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకునేలా ఏర్పాట్లు చేశారు. ఒకవేళ స్లాట్ బుకింగ్ ద్వారా కాకుండా నేరుగా మాన్యువల్ పద్ధతిలోనూ రిజిస్ట్రేషన్లు చేసుకునే వెసులుబాటును పైలట్ పద్ధతిలోనూ కొనసాగించనున్నారు. అత్యవసర సందర్భాల్లో రిజిస్ట్రేషన్ల కోసం ప్రతి రోజూ సాయంత్రం 5%–%6 గంటల సమయంలో ఐదు వాకిన్ రిజిస్ట్రేషన్లు అనుమతించనున్నారు. ఇందులో మొదట కార్యాలయానికి వచ్చిన వారికి 'ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్'విధానంలో రిజిస్ట్రేషన్లు చేయనున్నారు.

**కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ**

స్లాట్ బుకింగ్ విధానం కోసం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్వ్యవస్థీకరించాలని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ నిర్ణయించింది. అందులో భాగంగా ఎక్కువ రద్దీ ఉండేవి, రద్దీ లేని వాటిని అనుసంధానం చేసి పనిభారాన్ని సమం చేయనున్నారు. ఈ క్రమంలోనే రంగారెడ్డి జిల్లాలోని చంపాపేట, సరూర్‌నగర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిని విలీనం చేయాలని నిర్ణయించారు. అదేవిధంగా కుత్బుల్లాపూర్ లాంటి రద్దీ ఎక్కువ ఉండే కార్యాలయాల్లో రోజుకు 48 స్లాట్లు సరిపోవనే ఉద్దేశంతో ఇద్దరు సబ్‌రిజిస్ట్రార్లను అదనంగా నియమించనున్నారు. తద్వారా ఈ కార్యాలయంలో రోజుకు 144 స్లాట్లు అందుబాటులోకి రానున్నాయి. దీనికి తోడు క్రయవిక్రయదారులు డాక్యుమెంట్ల తయారీ కోసం ఇతరులపై ఆధారపడకుండా సొంతంగానే దస్తావేజులను తయారు చేసుకునే వెసులుబాటును కూడా ఆ శాఖ కల్పించనుంది. ఇందుకోసం శాఖ వెబ్‌సైట్‌లో ఒక మాడ్యూల్‌ను పొందుపర్చాలని, దీని ద్వారా సేల్‌డీడ్ దస్తావేజులు తయారు చేసుకునే అవకాశం కల్పించాలని నిర్ణయించింది. దీనికి తోడు రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు 'ఆధార్%–%ఈ సంతకం'విధానాన్ని ఈనెలాఖరులోగా అందుబాటులోకి తేవాలని యోచిస్తోంది. రిజిస్ట్రేషన్ సమయంలో అమ్మిన, కొన్న వారితో పాటు సాక్షులు, సబ్‌రిజిస్ట్రార్ స్వదస్తూరితో సంతకాలు చేయడం లేదా వేలిముద్రలు వేయడానికి చాలా సమయం పడుతోందని, ఈ విధానం అమల్లోకి వస్తే ఆధార్‌లో ఉన్న సంతకాన్ని నమోదు చేస్తామని ఆ శాఖ వర్గాలు చెబుతున్నాయి.

ఇక, డబుల్ రిజిస్ట్రేషన్లకు చెక్‌పెట్టే దిశలో కూడా ఆ శాఖ మరో అడుగు ముందుకు వేయనుంది. ఇందుకోసం ఇప్పటికే చాలా రాష్ట్రాలు సవరించుకున్నట్లుగానే తెలంగాణలో కూడా రిజిస్ట్రేషన్ల చట్టాన్ని సవరించేందుకు ఏర్పాట్లు చేస్తోంది.

# వలంటీర్లను మోసం చేసిన జగన్ ప్రభుత్వం

అయితే వాలంటీర్లకు సంబంధించి గత ప్రభుత్వం అధికారికంగా ఎలాంటి జీవోలు ఇవ్వలేదన్నారు. సరైన ఉత్తర్వు పత్రాలను, జీతభత్యాలను లేకుండానే వారిని గత ప్రభుత్వం నియమించింది. గౌరవ వేతనాలు విచిత్రంగా ఎక్కడ నుంచి అందించిందో కూడా తెలియని పరిస్థితి కనిపించింది. నేను ఈ విషయంపై చర్చకు తీసుకురాగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ పరిశీలన చేసి వాలంటీర్లకు సంబంధించి ఎలాంటి అధికారిక నియామకాలు జరగలేదని గుర్తించారు. వాలంటీర్ల ఉద్యోగాల పేరుతో గత వైసీపీ ప్రభుత్వం వారిని నిలువునా వంచించిందని ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. వాలంటీర్లను సేవ చేయడానికి తీసుకొని గౌరవ వేతనాల పేరుతో అనధికారిక చెల్లింపులు జరిపినట్లు- తెలుస్తోందన్నారు. పేరుకు ప్రభుత్వ ఉద్యోగాలు అని నమ్మించి, పూర్తిగా వారు ఏ కోవలోకి చెందకుండా పని చేయించుకున్నారని స్పష్టం చేశారు. అసలు జీతాలు ఎక్కడ నుంచి వచ్చాయో వాలంటీర్లు అంతా సంఘ నాయకులను ప్రశ్నించాలని, విచిత్రమైన అకౌంటింగ్ తో యువతను నిలువునా మోసం చేసిన ఘనత గత ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. యువత జీవితాలు బాగుండాలని కలలు కనే వ్యక్తినని, వాలంటీ-ర్లను ఆదుకునే విషయంలో సరైన దారి వెతుకుతామని శ్రీ పవన్ కళ్యాణ్ గారు హామీ ఇచ్చారు. అల్లూరి సీతా రామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం కురుడి గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్థులు చెప్పిన సమస్యలు అసాంతం విన్నారు. వాటిని రాసుకున్నారు. అనంతరం సమస్యలపై అధికారులకు తగు సూచనలు చేసి పరిష్కార మార్గాలు వెతకాలని చెప్పారు. ఈ సందర్భంగా కొందరు యువత వాలంటీర్ల సమస్యలను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకొచ్చారు. ఇకపోతే తన పర్యటనలో గిరిజనులు గంజాయి సాగు జోలికి వెళ్లొద్దని అన్నారు. గంజాయి కంటే తులసి, మారేడు మొక్కలు నాటడం మంచిది. మేము పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాం. మీకు సమస్యలు ఉంటే వాటిని తీర్చడానికి మేము పని చేస్తాం. తప్పు జరిగినప్పుడు మాట పడటానికి కూడా సిద్ధంగానే ఉన్నాం. నాకు మొదట నుంచి ప్రకృతి అంటే ప్రేమ, అడవి అంటే అభిమానం. నేను గిరిజనుడుగా పుట్టలేదు కానీ నాలో గిరిజన మనస్తత్వం ఉంది. అడవి బిడ్డల ఆక్రందన, వేదన నా మనసుకు ఎప్పుడు తాకుతూనే ఉంటాయి. వారి కష్టం నా కష్టం అనుకుంటాను.

# మార్క్ శంకర్‌కు గాయాలు

## క్షేమంగానే ఉన్నాడంటూ స్పందించన చిరంజీవి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ గాయాలపాలయ్యాడు.. అస్వస్థతకు గురికావడంతో ఆస్పత్రిలో చేర్చారు.. సింగపూర్‌లో జరిగిన ఈ ఘటనతో పవన్ కల్యాణ్ ఫ్యాన్స్, జనసేన శ్రేణులు ఆందోళనలో ఉండగా.. పవన్ కల్యాణ్ కుమారుడికి గాయాలపై మెగాస్టార్ చిరంజీవి స్పందించారు.. 8 ఏళ్ల మార్క్ శంకర్ ప్రస్తుతం బాగానే ఉన్నాడని తెలిపారు.. మార్క్ శంకర్ కాళ్లకు స్వల్ప గాయాలయ్యాయని చిరంజీవి తెలిపారు. సింగపూఖలోని రివర్‌వాలీ ప్రాంతంలో వున్న టొమోటో కుకింగ్ స్కూల్‌లో చదువుకుంటున్నాడు .. చిన్న పిల్లలకు వంటల పాఠాలు చెప్పే స్కూల్‌గా పాపులర్ అయ్యింది టొమోటో కుకింగ్ స్కూల్.. అయితే, ఉదయం ఈ స్కూల్‌లో ప్రమాదం చోటు- చేసుకుంది.. అగ్ని ప్రమాదంలో పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్‌తో పాటు మరో 14 మంది చిన్నారులు, నలుగురు పెద్దవాళ్లు తీవ్రంగా గాయపడ్డారు.. క్షతగాత్రులను వెంటనే సమీపంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.. ఇక, మన్యం పర్యటనలో ఉన్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. తన పర్యటనను కుదించుకుని.. హుటాహుటిన విశాఖపట్నం నుంచి సింగపూర్ బయల్దేరేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు..



# మహావీర్ జయంతి

## 10న మాంసం దుకాణాల బంద్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మహావీర్ జయంతి సందర్భంగా ఈ నెల 10న గ్రేటర్‌లోని మాంసం విక్రయాలు జరుపకుండా, దుకాణాలు మూసి వేయాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పేర్కొంది. ఈమేరకు జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబరిది ఆదేశాలు జారీ చేశారు. మటన్, బీఫ్ తదితర మాంసం విక్రయ దుకాణాలు, కబేళాలు మూసి ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ట్రై పోలీస్ కమిషనర్లకూ సమాచారం అందించారు.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అచ్చంపేట ఎస్‌బిఐలో భారీ అవినీతి

## రైతుల ఖాతాల నుంచి కోటిన్నర కాజేసిన ఉద్యోగి

## పోలీసులకు ఫిర్యాదుతో ఉద్యోగి సస్పెన్షన్

**అచ్చంపేట,(క్రైమ్ మిర్రర్):** నాగర్ కర్నూల్ జిల్లాలో ఎస్బీఐ బ్యాంకు మేనేజర్ చేతివాటం వెలుగుచూసింది. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం కేంద్రంలోని ఎస్ బిఐ ఉద్యోగి బాగోతం వెలుగులోకి వచ్చింది. 45 మంది రైతుల ఖాతాల నుంచి కోటిన్నర రూపాయలను బ్యాంకు ఉద్యోగి కిరణ్ తన ఖాతాకు మళ్లించాడు. దీంతో రైతులు తమ ఖాతాల నుంచి డబ్బులు మాయం కావడంతో బ్యాంకు మేనేజర్ కు సమాచారం ఇవ్వడంతో పాటు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బ్యాంకు ఉన్నతాధికారుల కిరణ్‌ను సస్పెండ్ చేశారు. రైతుల నిలదీతతో డబ్బులు తిరిగి జమ చేస్తామని బ్యాంకు మేనేజర్ హామీ ఇచ్చాడు. చేతివాటం ప్రదర్శించి కోట్లు కొల్లగొట్టిన ఎస్బీఐ బ్యాంకు ఉద్యోగి కిరణ్, బ్యాంకు ఖాతాదారులైన 45 మంది రైతుల సొమ్ము కోటిన్నర తన ఖాతాలోకి మళ్లించుకున్నాడు. తమ ఖాతాల్లోని డబ్బు మాయం అవడంపై రైతులు బ్యాంకు మేనేజర్ ను నిలదీశారు. ఏవో కారణాలు చెప్తూ.. నేడు, రేపు అంటూ తప్పును కప్పిపుచ్చేందుకు బ్యాంకు మేనేజర్ ప్రయత్నం చేశాడు. రైతులు నిలదీయడంతో త్వరలోనే డబ్బులు ఖాతాలో జమ చేస్తానని బ్యాంకు మేనేజర్ హామీ ఇచ్చాడు. రోజులు గడుస్తుండడంతో ఆందోళనకు గురైన ఖాతాదారులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టినట్లు తెలిపారు. రైతుల సొమ్ము కోటిన్నర తన ఖాతాలోకి మళ్లించుకున్న ఉద్యోగి కిరణ్ ను అధికారులు సస్పెండ్ చేశారు.

# ఆర్టీసీ బస్సు బోల్తా: ఐదుగురికి గాయాలు

**హనుమకొండ, (క్రైమ్ మిర్రర్):** హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం చింతగట్టు రింగురోడ్డు వద్ద ఓ ఆర్టీసీ బస్సు బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ఐదుగురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడగా, మరో 15 మందికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. బస్సు ఒంగోలు నుంచి ఆదిలాబాద్ వెళ్తుండగా మంగళవారం తెల్లవారుజామున 3.30 గంటలకు ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు.

# వృద్ధిరేటులో వెనకబడ్డ తెలంగాణ

## మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** దేశీయ వృద్ధిరేటుతో పోలిస్తే రాష్ట్రం చాలా వెనుకబడి ఉంది. దేశ వ్యాప్తంగా సగటు జీఎస్టీ వృద్ధిరేటు 10 శాతం ఉందని హరీస్ రావు పేర్కొన్నారు. 2024-25లో రాష్ట్రం కేవలం 5.1 శాతం వృద్ధి సాధించినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. జీఎస్టీ వృద్ధి 12.3 శాతమన్న అసెంబ్లీలో భట్టి విక్రమార్క వ్యాఖ్యలు అవాస్తవమని తేలాయి. ఆర్థిక మంత్రి సభను మాత్రమే కాదు.. రాష్ట్ర పౌరులను మోసం చేశారు. కొవిడ్ వేళ తప్ప ఇంత తక్కువ జీఎస్టీ వృద్ధి ఎన్నడూ నమోదు కాలేదు. ఇది రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం.. నిర్లక్ష్యానికి నిదర్శనం. రాష్ట్ర వృద్ధి రేటు- తగ్గడానికి ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలే కారణం. సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం విఫలమైంది. గ్రామీణ ప్రాంతాల్లో ఖర్చు సామర్థం తగ్గిపోయింది. హైడ్రా, మూసీ ప్రక్షాళన వంటి తప్పుడు విధానాలతో పెట్టు-బడులు రావడం లేదు. ప్రజల చేతిలో డబ్బు లేకపోతే వినియోగం ఎలా పెరుగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. అంకెల గారడీతో కాకుండా వాస్తవాల ఆధారంగా పాలన అందించాలని హరీశ్‌రావు సూచించారు.

# భూ కబ్జాలు నిరూపిస్తే రాజీనామా చేస్తా

## బిఆర్ఎస్‌కు కడియం శ్రీహరి సవాల్

**జనగామ, (క్రైమ్ మిర్రర్):** భూ కబ్జాలు నిరూపిస్తే రాజీనామా చేస్తానని బిఆర్ఎస్‌కు కడియం శ్రీహరి సవాల్ విసిరారు. తనపై వచ్చిన భూకబ్జా ఆరోపణలను స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తిప్పికొట్టారు. బిఆర్ఎస్ నేతలు చేస్తున్న కుట్రలుగా అభివర్ణించారు. భూ కబ్జాలను నిరూపించాలని సవాల్ చేశారు. దేవునూరు గుట్టలను ఆక్రమిస్తున్నారంటూ భారాస నేతలు చేసిన ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. దీనిపై ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడారు. తన 30 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదు. 2వేల ఎకరాలు కబ్జా చేశానంటూ ఎలాంటి ఆధారాలు లేకుండా దుష్ప్రచారం చేస్తున్నారు. బినామీలకు భూములు అప్పగించేందుకు యత్నిస్తున్నానంటూ తప్పుడు ప్రచారం జరుగుతోంది. నేను కబ్జా చేసినట్లు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి పల్లా రాజేశ్వర్‌రెడ్డి, రాజయ్య ఇంట్లో గులాంగా పనిచేస్తా. ఆరోపణలు నిరూపించలేకపోతే వారు నాకు గులాంగా ఉంటారా? తప్పుడు ఆరోపణలపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటా అని కడియం శ్రీహరి అన్నారు. తన విమర్శలను తట్టుకోలేక ఎదురుదాడి విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎవరేమిటో ప్రజలకు బాగా తెలుసుని అన్నారు.

## గ్యాస్ ధరలతో

# అదనపు భారం

## పెరుగుతున్న ధరలతో తీవ్ర ప్రభావం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** పెరిగిన పెట్రో,గ్యాస్ ధరలతో వాహనదారులు గొల్లుమంటున్నారు. తెల్లారేసరికి ఎంత పెరుగుతుందో అన్న ఆందోళనలో ఉన్నారు. ఇటీవల పెరిగిన ధరలతో ఒక్కో వాహనదారుడిపై కనీసం 300 వరకు అదనపు భారం పడుతుందని అంచనా వేస్తున్నారు. ఇవి కాక రవాణారంగంపై పెరుగుదల ప్రభావం పడుతోంది. దీంతో నిత్యావసర ధలరు విపరీతంగా పెరిగాయి. గతంలో మహా అయితే ఏడాదిలో రెండుసార్లు ఇంధనం ధరలు పెరిగేవి. ఇప్పుడేమో తెల్లవారితే ధరల్లో మార్పు కనిపిస్తోంది. అప్పట్లో ధరల పెరుగుదల తెలుసుకుని వినియోగదారులు ముందుగానే పెట్రోల్, డీజల్ పోయించుకునేవారు. ఇప్పుడు ముందు రోజు పెట్రోల్ పోయించుకున్న ధరకు, మరుసటి రోజుకు గమనిస్తే మనకు తెలియకుండానే పైసల్లో పెరుగుతోంది. ఈ పైసలే.. రోజుల వ్యవధిలో రూపాయిల్లోకి చేరుతున్నాయి. పెట్రోల్ నిత్యావసర సరుకులా మారింది. ఈ క్రమంలో పెరుగుతున్న ధరలు భారంగా మారుతున్నాయి. పరోక్ష భారం కూడా ఎక్కువే.పెట్రోల్, డీజల్ ధరలు రోజు వారీగా చూసినప్పుడు పెరుగుదల పైసల్లోనే కనిపిస్తోంది. ప్రత్యక్షంగా వినియోగదారుడిపై దాని ప్రభావం అంతగా కనిపించదు. కానీ, వాటి ధరల పెంపుతో రవాణా ఛార్జీలు, వస్తువుల తయారీపై భారం పడుతోంది. డీజల్ ధర పెరుగు దలతో వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ట్రాక్టరు, హార్వెస్టర్ అద్దె ధరలు పెరిగి పెట్టుబడి ఖర్చులు పెరుగుతున్నాయి. ఇవన్నీ వాహనాల్లేని వినియోగదారులపైనా భారం పడుతున్నాయి. ఇకపోతే తాజాగా వంటగ్యాస్ సిలెండర్లు,పెట్రోల్, డీజిల్ పై వడ్డింపు మొదలైంది. ప్రభుత్వం సోమవారం ఎల్ పిజి ధరను రూ. 50 పెంచింది. ఉజ్వల వినియోగదారులతో పాటు,



సాధారణ ప్రజలకూ కూడా గ్యాస్ సిలెండర్ ధర పెరుగుతుంది. అలాగే, పెట్రోలు, డీజిల్ పై ఎక్సైజ్ డ్యూటీని కేం ద్ర ప్రభుత్వం 2 రూపాయలు పెంచింది. కొత్త ధరలు ఏప్రిల్ 8 నుంచే అమలులోకి వచ్చాయి. ఉజ్వల పథకం లబ్దిదారులకు ప్రస్తుతం రూ. 500 గా ఉన్న గ్యాస్ సిలిండర్‌కు ఇక రూ. 550 చెల్లించాలి. అలాగే సాధారణ వినియోగదారులకు ప్రస్తుతం 803 రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్‌కు ఇక 853 రూపాయలు చెల్లించాలి. హైదరాబాద్, సికింద్రాబాద్‌లో ప్రస్తుతం గ్యాస్ సిలెండర్‌కు రూ. 855 రూపాయలు చెల్లిస్తున్న వినియోగదారులు ఇక రూ. 905 చెల్లించవలసి ఉంటుంది. చమురు మార్కెటింగ్ కంపెనీలు ఏటా 43 వేల కోట్ల రూపాయలు నష్టపోతున్న కారణంగానే ఎల్ పిజీ ధరలు పెంచవలసి వచ్చినట్లు కేంద్రమంత్రి హర్దీప్ పురి వివరించారు. పెట్రోల్, డీజిల్ పై ఎక్సైజ్ సుంకం పెంచడం వల్ల రీటైల్ ధరల పై ఎలాంటి ప్రభావం పడదని రెవిన్యూ విభాగం నోటిఫికేషన్ లో పేర్కొంది.



## కెటిఆర్ అరెస్ట్ కాకుండా

# రేవంత్ అడ్డుపుల్ల

### కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపణ

హైదరాబాద్,ఏప్రిల్8(ఆర్ఎన్ఎ): భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ జైలుకు వెళ్లకుండా సీఎం రేవంత్‌రెడ్డే కాపాడుతున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు. ఇంతకాలం అయినా కేసులు పెట్టి ఎందుకు విచారించడం లేదో అర్థం చేసుకోవచ్చన్నారు. ఈ మేరకు బండి సంజయ్ ఓ ప్రకటన విడుదల చేశారు.కేటీఆర్, రేవంత్ ఏకమై భాజపాను దెబ్బతీసేందుకు మళ్లీ కుట్రలు చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గాల పునర్విభజన పై చెన్నైలో జరిగిన సమావేశానికి కేటీఆర్, రేవంత్ రెడ్డి కలిసే వెళ్లారు. హైదరాబాద్‌లో త్వరలో జరగబోయే సమావేశానికీ ఇద్దరూ కలిసే ప్లాన్ చేస్తున్నారు. ఆ ఇద్దరూ కలిసే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్, భారాస ఎంపీలతో ఓటు వేయించారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ ఇద్దరూ కలిసే మజ్లిస్ పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు సిద్ధమయ్యారు. పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ రేవంత్‌ను కాపాడేందుకే కేటీఆర్ భారాస అభ్యర్థిని బరిలోకి దించలేదు. తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్పినా కేటీఆర్ బుద్ధి మారలేదు. హెచ్‌సీయూ భూములపై సీబీఐ విచారణకు సిద్ధమా? భూదందా, అవినీతిపరులపై ఉక్కుపాదం మోపే మోదీ సర్కార్ కేంద్రంలో ఉందని బండి సంజయ్ పేర్కొన్నారు.

# రేవంత్ రెడ్డిని కాపాడుతుందే బీజేపీ నాయకత్వం

**బీజేపీ, కాంగ్రెస్ ఉమ్మడి సిఎం రేవంత్‌రెడ్డి**

**రక్షణ కవచంగా నిలిచిన బండి సంజయ్**

**మీడియాతో కెటిఆర్**



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** సీఎం రేవంత్ రెడ్డిని కాపాడుతుందే బీజేపీ నాయకత్వమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కెటి రామారావు ఆరోపించారు. దేశంలో అత్యంత పవర్ ఫుల్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని తెలిపారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యంగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం కేటీఆర్ మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా ..బీజేపీ, కాంగ్రెస్ ఉమ్మడిగా బలపర్చిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని చెప్పారు.రేవంతర్ రెడ్డికి బండి సంజయ్ రక్షణ కవచమని కేటీఆర్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అనుకుంటే హెచ్‌సీయూ భూముల అమ్మకం ఆపలేదా అని నిలదీశారు.రాజకీయ బాంబులు పేలకపోవటంతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సైలెంట్ అయ్యారని విమర్శించారు. అమృత్ టెండర్లలో అవినీతి జరిగిందని బీజేఎల్పీ లీడర్ మహేశ్వరరెడ్డి కూడా అన్నారని కేటీఆర్ గుర్తుచేశారు. రేవంత్, రాహుల్ (ఆర్ఆర్) టాక్స్ అని స్వయంగా ప్రధాని మోదీ అన్నారని... కానీ యాక్షన్ ఎందుకు తీసుకోలేదని కేటీఆర్ ప్రశ్నించారు. బీజేపీ కోసం తామెందుకు.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉంటామని అన్నారు. హైదరాబాద్ పరిధిలో పోటీకి తమకు సరిపడా నంబర్ లేదని చెప్పారు. ఎన్నికల్లో పోటీపై తమ విధానం తమకు ఉంటుందని అన్నారు. ఎల్పీజీ ధర పెంచి కేంద్ర ప్రభుత్వం ప్రజల నడ్డి విరుస్తోందని విమర్శించారు. హెచ్‌సీయూ భూముల విషయంలో కేంద్రమంత్రి బండి సంజయ్‌కు అంత ఉలికిపాటు ఎందుకని కేటీఆర్ ప్రశ్నించారు. జాతీయ పార్టీలను నమ్ముకుంటే తెలంగాణ మునిగినట్లేనని విమర్శించారు. వరంగల్ సభ ద్వారా ఇదే సందేశాన్ని కేసీఆర్ ప్రజలకు ఇవ్వబోతున్నారని తెలిపారు. హాస్టల్స్, గురుకులాల్లో సన్న బియ్యం ప్రవేశపెట్టిందే కేసీఆర్ అని చెప్పారు. సన్న బియ్యం కాన్సెప్ట్ కొత్తదేమీ కాదని అన్నారు. లోకల్ బాడీ ఎన్నికలు పెడితే.. కాంగ్రెస్‌కు ఉన్న ఆదరణ ఏంటో తెలుస్తుందని కేటీఆర్ తెలిపారు. నీటి కేటాయింపుల విషయంలో ఏపీ తరుపున వాదనలు వినిపించిన ఆదిత్యనాథ్ దాస్‌ను తెలంగాణ అడ్వైజర్‌గా నియమించడం ఏంటని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. చంద్రబాబు చెప్పినందున.. ఆదిత్యానాథ్ దాస్‌ను పెట్టుకున్నారేమోనని విమర్శించారు. తెలంగాణకు వ్యతిరేకంగా కొట్లాడిన వ్యక్తిని రాష్ట్ర ప్రభుత్వం నియమించటం ఏంటని కేటీఆర్ నిలదీశారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న నీటి సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శలు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గోదావరి, కృష్ణా జలాల్లో విచ్చలవిడిగా జలదోపిడికి పాల్పడ్డారని ఆరోపించారు. కాంగ్రెస్‌కు కేసీఆర్‌పై ఉన్న ద్వేషంతో రైతులను ఎండ గడుతున్నారని ధ్వజమెత్తారు. మేడిగడ్డ ఎప్పుడు కొట్టుకుపోతుందా అని.. కాంగ్రెస్ గుంట నక్కలా ఎదురుచూస్తోందని కేటీఆర్ విమర్శించారు.

# పవన్ తనయుడికి ప్రమాదం

## త్వరగా కోలుకోవాలని ఆశించిన జగన్, రోజా

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ గాయాలపాలయ్యాడు.. మరోవైపు.. ఈ ఘటనపై వైసీపీ అధినేత వైఎస్ జగన్, మాజీ మంత్రి ఆర్కే రోజా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.. మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు.. ఈ ప్రమాదంపై సోషల్ మీడియా వేదికగా స్పందించిన వైఎస్ జగన్.. సింగపూర్ లోని పాఠశాలలో జరిగిన అగ్ని ప్రమాదంలో డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ గాయపడిన ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.. క్లిష్ట సమయంలో భగవంతుడు ఆయన కుటుంబానికి అండగా ఉండాలని కోరుకున్నారు.. మార్క్ శంకర్ త్వరగా పూర్తిగా కోలుకోవాలని కోరుకుంటున్నట్టు- ట్వీట్ చేశారు.. మాజీ మంత్రి ఆర్కే రోజా స్పందిస్తూ.. పవన్ కల్యాణ్ చిన్నబాబు మార్క్ శంకర్ ప్రమాద వార్త నా మనసును ఎంతో కలచివేసింది. ఆ చిన్నారి త్వరగా కోలుకొని, దీర్ఘాయుష్, ఆరోగ్యంతో కుటుంబంతో కలసి ఆనందంగా గడపాలని భగవంతుణ్ణి మనస్ఫూర్తిగా

# మియాపూర్‌లో లారీ బీభత్సం

## పోలీసులపైకి దూసుకొచ్చిరన లారీ

## ప్రమాదంలో హోంగార్డు మృతి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మియాపూర్ (ঃ৺ూశూషస) మెట్రో స్టేషన్ వద్ద లారీ బీభత్సం సృష్టించింది. విధుల్లో ఉన్న ముగ్గురు ట్రాఫిక్ కానిస్టేబుళ్లపైకి లారీ దూసుకెళ్లింది. దీంతో ఒకరు మరణించగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుళ్లు సింహాచలం, రాజవర్ధన్, విజేందర్ సోమవారం రాత్రి 11 గంటల సమయంలో మెట్రో స్టేషన్ పిల్లర్ నంబర్ 600 వద్ద విధులు నిర్వహిస్తున్నారు. నో ఎంట్రీ వాహనాలను నియంత్రిస్తున్నారు. అదే సమయంలో కూకట్‌పల్లి భరత్ నగర్‌లో బియ్యం బస్తాలను అన్‌లోడ్ చేసిన ఓ లారీ.. మియాపూర్ వైపు అతివేగంగా వచ్చి ట్రాఫిక్ బూత్‌ను ఢీకొట్టింది. దీంతో అక్కడే విధులు నిర్వహిస్తున్న సిబ్బందిపై పడింది. దీంతో హోంగార్డు మృతి చెందాడు. లారీ దూసుకు రావడంతో ట్రాఫిక్ విధుల్లో ఉన్న రాజవర్ధన్, వికేందర్, సింహాచలం తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స నిమిత్తం వీరిని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సింహాచలం మృతి చెందాడు. మరో ఇద్దరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ పరారీలో ఉన్నాడు. మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఎడిటోరియల్



# విఫల విపక్షంగా కాంగ్రెస్ పార్టీ

## ప్రధాన సమస్యలపై కానరాని చిత్తశుద్ధి

## పార్లమెంటులో నిలదీయలేకపోతున్న వైనం

ప్రజాస్వామ్యం బలంగా సాగాలంటే బలమైన ప్రతిపక్షం అవసరం. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలపడాలనుకుంటున్నా.. బలమైన నిర్ణయాలు తీసుకోవడం లేదు. బలంగా పోరాడడం లేదు. కనీసం ఇతర పక్షాలను కలుపుకుని పోవడంలోనూ వైఫల్యం కానవస్తోంది. ఎంతసేపు రాజ్యాంగ ప్రతిని పట్టుకుని రాహుల్ మాట్లాడడం తప్ప ప్రధాన సమస్యలపై నిర్మాణాత్మక చర్యలకు పూనుకోవడం లేదు. అలాగే వక్ఫ్ చట్టం లోని మంచి చెడులపై మాట్లాడలేకపోయారు. అందుకే ఇండియా కూటమిని బలంగా నిర్మించడం లోనూ విఫలమయ్యింది. దేశం ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్నా... ప్రతిపక్షాలు ఉమ్మడిగా మోడీ ప్రభుత్వాన్ని నిలదీయలేక పోతున్నాయి. ప్రభుత్వ విధానాలను నిగ్గదీయలేకపోతున్నాయి. కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకించారు. అందుకే పెద్దగా బలమైన కూటమిగా కాంగ్రెస్ కానరావడం లేదు. ప్రధాన సమస్యలను పార్లమెంటులో చర్చించడంలో కాంగ్రెస్ విఫలం అయ్యింది. ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న నిరుద్యోగం, జిఎస్టీ తదితర అంశాలపై స్పష్టత కానరావడం లేదు. మరోవైపు కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఉన్నా, తన పాత్రను బలంగా నిర్వహించలేక పోతున్నది. మిగతా పార్టీలను కలుపుకుని అధికారపార్టీకిచెక్ పెట్టకోలేకపోతున్నది. ప్రజలను అనేకానేక సమస్యలు వెన్నాడుతున్నాయి. ప్రజలు ప్రభుత్వ విధానాలతో నానాయాతన పడుతున్నారు. ప్రధానంగా పెట్రో ధరలు, గ్యాస్ ధరలు, నిత్యావసర ధరలతో ప్రజలు ఆందోళన

చెందుతున్నారు. సమస్యలపై చర్చించే విషయంలో ఉమ్మడిగా పోరాడలేక పోతున్నాయి. నిజానికి దేశంలో కాంగ్రెస్ పార్టీ దుస్థితి గురించి ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిది. బలపడాలన్న కాంక్ష కనిపించడం లేదు. ప్రజల పక్షాన పోరాడాలన్న తపన కానరావడం లేదు. ఒకరకంగా ప్రతిపక్ష పార్టీ బలంగా లేకపోవడం వల్ల మోడీకి బలం తక్కువున్నా ఏమీ చేయలేక పోతున్నారు. ప్రతిపక్షాల అనైక్యత అవినీతి కారణంగా మోడీ ప్రభుత్వం ప్రతిపక్షాలను ఖాతరు చేయడం లేదు. వారు ఇచ్చే ఎలాంటి సూచనలను కూడా పరిగణించడం లేదు. ధాన్యం సేకరణపై జాతీయ విధానం కావాలని రైతులు పట్టుబట్టి పోరాడుతున్నా ఖాతరు చేయడం లేదు. దీనిని బట్టి రైతులపట్ల మోడీ ప్రభుత్వానికి ఏ మాత్రం ప్రేమ ఉందో గమనించ వచ్చు. ప్రభుత్వరంగ సంస్థలు, బ్యాంకులు, బీమా సంస్థల ప్రైవేటీ కరణ,లేబర్ కోడ్‌ల అమలు, ప్రభుత్వ ఆస్తుల నగదీకరణతో పాటు మరిన్ని ఆర్థిక సంస్కరణల విషయంలో మరింత వేగంగా చర్యలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. సాగు చట్టాలను వెనక్కు తీసుకున్నా రైతుల గురించి ఆలోచించే దాఖలాలు కనిపించడం లేదు. కనీస మద్దతుధరకు విలువ లేకుండా పోతుంది. మద్దతు ధరల కోసం రైతులు ఆందోళన చేస్తున్నా పట్టించుకోలేదు. ఒంటరిగా పోరాడి నందున కాంగ్రెస్‌కు ఫలితం దక్కడం లేదు. ప్రధాన సమస్యలపై కలసికట్టుగా పోరాడేందుకు వ్యూహం పన్నడంలో రాహుల్, సోనియాలు పూర్తిగా విఫలం అవుతున్నారు. బిజెపి నేతలు కూడా ప్రజల సమస్యలపై చర్చించాలన్న ఇంగితాన్ని ప్రదర్శించడం లేదు. నేతలు ఎవరు కూడా మోడీకి భయపడి ఏమీ మాట్లాడడం లేదు. నిజానికి దేశంలో నేటికీ పంటల కొనుగోళ్లకు సంబంధించి ,మద్దతు ధరలకు సంబంధించి స్పష్టమైన విధానాలు లేవు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను ఎలాగైనా కొనుగోలు చేసి...వాటిని ప్రజలకు చేర్చాలన్న విధానాలూ లేవు. పంటల కొనుగోళ్లకు సంబంధించి జాతీయవిధానం, ఆహారపంటల ఎగుమతుల విధానాలను అమలు చేయడం లేదని వ్యవసాయ నిపుణులు ఎప్పటినుంచో మొత్తుకుం టున్నారు. సమస్యలను ఎత్తి చూపడంలో విపక్షాలు విఫలం అవుతున్నాయి. దేశంలో విభిన్న వాతావరణ పరిస్థితులు..విభిన్న ఆహారపు అలవాట్లు ఉన్నందున.. ఏ ధాన్యం ఎక్కడ ఎంత అవసరమో ..దానికి అనుగుణంగా ఏ పంటలు అవసరమో కేంద్రం వద్ద ప్రణాళిక లేదు. సమస్యలపై సమగ్రంగా చర్చించాలన్న స్పృహ విపక్షాలకు లేదు. అధికారపక్షానికి అంతకకన్నా శ్రద్ధ లేదు. దేశంలో అనుత్పాదక రంగాలను పెంచి పోషిస్తూ.. దుబారా ఖర్చులు చేస్తున్నారు. వీటి గురించి ఎవరు కూడా నిలదీయడం లేదు. బ్యాంకులను ముంచినోళ్లను.. కంపెనీలు పెట్టి రుణాలు ఎగ్గొట్టినోళ్లను వెనకేసుకుని వస్తున్న మోడీ ప్రభుత్వం రైతులకు సంబంధించి ఆమోదయోగ్య విధానాలను మాత్రం రూపొందించడం లేదు. పంటల కొనుగోళ్లను రాష్ట్రాలకు వదిలేయడం వల్ల ధాన్య సేకరణ అన్నది ఇప్పటికీ ఓ మిధ్యగా మారింది. ఈ సమస్యలపై మోడీ దాటవేత ధోరణితో దేశం తీవ్ర సమస్యను ఎదుర్కోనుంది.



# రాజ్యాంగ పరిధిలో వక్ఫ్ చట్టం !

రాజ్యాంగ ప్రతిని చేతబట్టి..ఎన్నికల్లో ప్రచారంలో పాల్గొన్నప్రతిచోటా.. రాజ్యాంగానికి బిజెపి తూట్లు పొడుస్తోందంటూ వ్యాఖ్యానించిన కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ....వక్ఫ్ చట్టంలో రాజ్యాంగ ఉల్లంఘనలపై మాత్రం ఎక్కడా మాట్లాడలేదు. సరికాదా ఇది రాజ్యాంగ వ్యతిరక చర్య అంటూ వక్ఫ్ బిల్లుపై సోనియా పరివారం మాట్లారు. నిజంగా పాత వక్ఫ్ చట్టం ప్రకారం రాజ్యాంగ చర్యలు లేవు. వారు తీసుకున్న నిర్ణయా లను ప్రశ్నించలేం. అందుకే ఇంతకాలం ఇష్టారాజ్యంగా వక్ఫ్ రాజ్యాంగం నడిచింది. ముస్లింల అభివృద్ధిని విస్మరించారు. అందుకే దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో వక్ఫ్ చట్టానికి అనుకూలంగా ముస్లింలే ప్రదర్శనలు నిర్వహించారు. మోడీ చర్యలను సమర్థించారు. పార్లమెంటులో సైతం ఓవైసీ తప్ప పలువురు ముస్లిం ప్రజాప్రతినిధులు బిల్లును సమర్థించారు. ఈ క్రమంలో వివిధ దేశాల్లో ఉన్న చట్టాలను పరిశీలించి, వక్ఫ్ చట్టంలో మార్పులను, అదికూడా రాజ్యాంగానికి లోబడి తీసుకుని రావడం ఆహ్వానించదగ్గ విషయం. దీనిని దేశం యావత్తూ ఆమోదించినా, ముస్లిం పెద్దలు అంగీకరించినా,ఓటు బ్యాంక్ రాజకీయాలకు అలవాటు పడిన కాంగ్రెస్ స్కంధావారం మాత్రం తప్పుడపుతూనే ఉంది. చట్టసభలు చట్టాలను చేయవచ్చు, చేయక పోవచ్చు.. కాలానుగుణంగా అవసరాల బట్టి చట్టాలను సవరించవచ్చు. అయితే ఆ పని చేసేటప్పుడు చట్టసభ సభ్యులు అవసరాలు గుర్తించి చర్యలు తీసుకోవాలి. ఇలా రాజ్యాంగాన్ని మనం పలుమార్లు సవరించుకున్నాం. విభజన ఎజెండా అంటూ కాంగ్రెస్, ఓవైసీ తదితరులు చేస్తున్న వాదనలో పసలేదు. ఇందులో ఎదురయ్యే అభ్యంతరాలను భవిష్య దృక్పథంతో పరిష్కరించే సూత్రం అవలంబించడం ద్వారా మోడీ ప్రభుత్వం దార్శనికతను ప్రదర్శించింది. ఇంకా కఠిన నిర్ణయాలు ఉండాలని మహారాష్ట్రకు చెందిన ఓ హిళా ఎంపి డిమాండ్ చేయడం గమనించాలి. అనేక వైవిధ్యాలు కలిగిన భారత్ వంటి దేశంలో సమాజానికి మేలు చేసే విధానాలు అవలంబించడం మంచిది. అయితే దురదృష్టవశాత్తు ఇంతకాలం ఇలాంటి విపరీత పరిణామాలను కాంగ్రెస్ అవలంబించింది. కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం చట్టాలను కూడా తమకు అనుకూలంగా మార్చుకున్న తీరును ఎండగట్టాల్సిందే. దేశవ్యాప్తంగా విస్తృత చర్చతోపాటు అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదాలకు దారితీసిన వక్ఫ్ సవరణ బిల్లు 2025 ఎట్టకేలకు పార్లమెంట్ ఆమోదం పొందిన తీరు దార్శనికతను చూపింది. వక్ఫ్ ఆస్తుల నిర్వహణ అనగా, ఇస్లాం మతం ప్రకారం మతపరమైన లేదా దాతృత్వ కార్యాల కోసం శాశ్వతంగా అంకితమిచ్చిన ఆస్తుల నిర్వహణ, వాటిని దుర్వినియోగం కాకుండా పరిరక్షించడం, ఆయా ఆస్తులను మతపరమైన లేదా దాతృత్వ ప్రయోజనాలకు వినియోగించడం తదితర అజమాయిషీకి సంబంధించిన చట్టం 1995లో తీసుకురావడమైంది. ఇది పూర్తిగా శాశ్వతంగా మతపరమైన ప్రయోజనాల కోసమే ఉద్దేశించబడిందని చెప్పినా తదనంతరం దాని ఫలితాలు పరిశీలిస్తే కొందరికి ఆస్తులు కూడబెట్టేదిగా మారింది. అయితే ఈ చట్టం ఇస్లాం మత విశ్వాసాలను మించిపోయి న్యాయరహిత వక్ఫ్‌బోర్డులుగా మార్చివేసిందన్న ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా ముస్లింలు మాత్రమే వక్ఫ్‌బోర్డు పాలక వర్గాల్లో సభ్యులుగా ఉంటారు. ఈ చట్టంలోని సెక్షన్ 40 ప్రకారం ఎక్కడైనా ఏదైనా ఆస్తి వక్ఫ్ ఆస్తి అని నమ్మకం కలిగితే ఆ సమాచారాన్ని సేకరించే అధికారం వక్ఫ్‌బోర్డులకు ఉంటుంది.ఆపై నిర్ణయించే అధికారం కూడా ఉంటుంది. అంతేకాదు ఈ నిర్ణయాలను అమలు చేయాలని సంబంధిత జిల్లా మెజిస్ట్రేట్‌లను ఆదేశించే అధికారం కూడా ఈ బోర్డులకు ఉంటుంది. ఈ అధికారాలు బోర్డులు ఫిర్యాదు దారులుగా, దర్యాప్తు సంస్థలుగా, న్యాయ వ్యవస్థలుగా తయారు చేసింది. ఇది భారతీయ న్యాయ వ్యవస్థ నిబంధనలకు, ఆచరణలకు విరుద్ధంగా ఉంది. ఈ ప్రత్యేక అపరిమిత అధికారాలు దేశంలో అధిక శాతం

మంది ప్రజలకు,ముస్లింలకు, ముస్లిమేతరులకు కూడా ఆందోళన కలిగించేదిగా తయారయ్యింది. తప్పనిసరి గా దీన్ని మార్చవలసిన అవసరం ఉందని గ్రహించిన ప్రభుత్వం కొత్త సవరణ బిల్లును తీసుకుని రావాల్సి వచ్చింది. ఇదేదోఆషామాషీగా చేయలేదు. జెపిసిని నియించారు. సవరనలను స్వాగతించారు. పార్లమెంటులో సుదీర్ఘ చర్చ తరవాత చట్టంగా మార్చారు. ఇప్పుడు కొత్తగా వచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు పాత చట్టంలోని సెక్షన్ 40ను పూర్తిగా రద్దు చేసింది. ఇప్పుడు కొత్ చట్టం ప్రకారం ఏదైనా ఆస్తి వక్ఫ్‌ఆస్తి అనుకుంటే ప్రభుత్వ ఉన్నతాధికారి ముందు నిరూపించవలసి వస్తుంది. ఇంతకాలం అనేక చోట్ల ఇది వక్ఫ్ ఆస్తి అని ఆస్తులను గుంజుకున్న ఉదాహరణలు కోకొల్లలు. తమిళనాడులో ఇప్పుడు ఓ కేసులో కొంత భూమికి వక్ఫ్ నుంచి విముక్తి కలిగింది. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డుల వ్యవస్థల విషయంలో అపరిష్కృత విధానాలు కొత్త బిల్లులో చోటుచేసుకున్నాయి. ఇదివరకు చట్టంలో ఈ బోర్డుల్లో ముస్లింలే సభ్యులుగా ఉండేవారు. ఇస్లామిక్ మత విశ్వాసం ప్రకారం అంకితమైన ఆస్తులను పర్యవేక్షించేవారు. ఇప్పుడు కొత్త బిల్లు ప్రకారం ఈ బోర్డుల్లో ముస్లిమేతరులకు కూడా సభ్యులుగా చోటు కల్పించే వీలుంది. దీనివల్ల బోర్డులు మరింత సమర్ధవంతంగా పనిచేస్తాయని చెబుతున్నారు. ముస్లిం ప్రార్థనా స్థలాలపై హిందువుల వివాదాలు ఇప్పటికే ముసురుకుంటున్నాయి. వీటిని పరిష్కరించాల్సి ఉంది. ముస్లిం పాలకుల దాడుల వల్ల అనేక హిందూదేవాలయాలు ధ్వంసం అయ్యాయి. ఆస్తులు అన్యాక్రాంతం అయ్యాయి.వాటికి పరిష్కారం దక్కే అవకాశం కూడా వచ్చింది. ప్రతిపాదిత చట్టం ముస్లింల పట్ల వివక్షతను చూపిస్తుందని వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ ఎంపీ జావేద్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. అయితే రాజ్యాంగ పరిధిలో చట్టం చేసినందున దీనిని వ్యతిరేకించే అవకాశం ఉండదు.

## బిజెపిది ప్రజావ్యతిరేక విధానం

**వక్ఫ్ చట్టంలో ముస్లిమేతరులకు స్థానం సరికాదు**

**ప్రజల మౌళిక వసతులు పట్టించుకోని ప్రభుత్వం**

**సిపిఎం సీనియర్ నాయకులు గఫూర్**

దేశంలో రోజురోజుకు ఫాసిజం పెరుగుతోందని సిపిఎం సీనియర్ నాయకులు గఫూర్ ఆందోళన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందని చెప్పారు. వక్ఫ్ సవరణ చట్టం ఏకపక్షమని అభిప్రాయపడ్డారు. ఇందులో ముస్లిమేతరులను సభ్యులగా చేయాలన్న నిర్ణయం సరికాదని అన్నారు. మార్క్సిజాన్ని ముందుకు తీసుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు.కేంద్రంలోని బిజెపి మతోన్మాద శక్తుల మనువాద పాలన, ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటీకరణ పేరుతో కార్పొరేట్లకు జాతి సంపదను అప్పచెప్పే విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఇకపోతే ఉపాధి కార్మికులను ఆదుకోవాలని అన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా వారికి కనీస వసతులు కల్పించాలని అన్నారు. ఏప్రిల్ మొదటి వారంలోనే ఎండలు ప్రతాపం చూపుతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరాయి. ఈ ఎండలతో ఉపాధి కార్మికులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వేసవి నేపథ్యంలో గతంలో ప్రతిరోజూ ఒక్కో కార్మికుడికి రెండు లీటర్ల తాగునీటి కోసం రూ.5 వేతనంతో పాటు ఇచ్చేవారు. ఇప్పుడా పరిస్థితి లేదని కార్మికులు తెలిపారు. తట్టకు రూ.3, గునపానికి రూ.5 ఇవ్వడం కూడా నిలిపివేశారని చెబుతున్నారు. ఒఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచామని అధికారులు చెబుతున్నా క్షేత్ర స్థాయిలో మాత్రం పూర్తిగా అందట్లేదు. పని ప్రదేశంలో కనీస వసతులను కల్పించడం ప్రభుత్వం మరిచిందని పలువురు ఉపాధి కార్మికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పనులు చేస్తున్న కార్మికులను వసతుల గురించి ఆరా తీయగా నీడ కోసం కనీసం టెంట్లు కూడా లేవు. మండుటెండలో పనులు చేయాల్సి వస్తోందని ఉపాధి కార్మికులు వాపోయారు. ప్రథమ చికిత్స కిట్లు ఉన్నప్పటికీ మందులు ఉండడం లేదని వివరించారు. రెక్కాడితేనేగాని డొక్కాడని పరిస్థితి వీరిది. ఎండలున్నప్పటికీ పొట్టకూటి కోసం ఉపాధి పనులకు వెళ్లాల్సి వస్తోంది. టెంట్లుగానీ, తాగునీటి సౌకర్యంగానీ కల్పించడం లేదు. ఇంటి నుంచే తాగునీటిని పట్టుకెళ్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే మందులు కూడా ఇవ్వడం లేదు. పని ప్రదేశాల్లో వారికి రోణ కల్పించాలని గఫూర్ కోరారు.

# గాంధీ కుటుంబ కనుసన్నల్లోనే పార్టీ

కాంగ్రెస్‌పార్టీలో నాయకత్వం మారినా.. పెత్తనం అంతా ఇప్పటికీ ఆ ముగ్గురి చేతుల్లోనే ఉంది. వారి కనుసన్నల్లోనే పార్టీ నడుస్తోంది. సోనియా,రాహుల్, ప్రియాంకలే నిర్దేశం చేస్తున్నారు. ఎందరు నేతలు ఉన్నా గాంధీ కుటుంబ సభ్యులకు మించిన నాయకులు కనపడడం లేదు. దళితనేత మల్లికార్జు ఖర్గే కేవలం పేరుకే అధ్యక్షుడు. విధానపరమైన నిర్ణయాలు తీసుకోలేరు. రాహుల్

కోటరఈ చెప్పినట్లుగా నడుచుకోవాల్సిందే. దీనికితోడు వయసు మీదపడడంతో పెద్దగా ఉత్సాహంగా కనిపించడం లేదు. అందుకే రాహుల్ స్థానంలో రాగలిగిన బలమైన నాయకుడెవరూ కాంగ్రెస్‌లో కనపడడం లేదు. రానున్న రోజులన్నీ కాంగ్రెస్‌కు పరీక్షను నిలిపేవే. ఎందుకంటే ఇప్పటి వరకు అన్నా చెల్లెళ్లు పెద్దగా సాధించేందేమీ లేదు.



అలాగే వారు సాధిస్తారన్న ఆశలు కూడా లేవు. ఇకపోతే వీరిని కాదని సోనియా ఎలాంటి నిర్ణయం తీసుకునేలా లేరు. మరీ ముఖ్యంగా అధికారం దక్కితే రాహుల్‌కే పగ్గాలు కట్టబెట్టాలన్నది సోనియా వ్యూహంగా ఉంది. కర్నాటక, ఆ తరవాత తెలంగాణలో అధికారం దక్కడంతో కొంత ఊరట లభించింది. ప్రియాంకకు పగ్గాలు అప్పగిస్తే ఏమైనా అదృష్టం మారుతుందా అని కూడా కొందరు ఆలోచన చేస్తున్నారు. కాంగ్రెస్‌ను తుడిచిపెడితే బిజెపికి దేశంలో ఇక తిరుగుండదు. ఆ తర్వాత భారత రాజకీయాలు పూర్తిగా బిజెపి చేతుల్లోకి మారుతాయి. ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ కూడా పూర్తిగా కనుమరుగు కానుంది. కాంగ్రెస్ కనుమరుగయితే ప్రాంతీయ పార్టీలను తొక్కేయాలని మోడీ చూస్తారు. వివిధ పద్ధతులతో మోడీ ప్రస్తుతం అనుసరిస్తున్న వ్యూహం కారణంగా కాంగ్రెస్ గింగిరాలు కొట్టుకుంటోంది. ఐటి శాఖ నోటీసులు, అకౌంట్లు సీజ్ చేయడం, జరిమానాలు విధించడం అంతా ఓ పద్దతి ప్రకారం సాగుతున్నాయి. కాంగ్రెస్ విముక్త భారత్ అన్న నినాదం పూర్తిగా సాకారం అయ్యే దిశగా భారత రాజకీయాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ పూర్తిగా అంతమయితే ప్రాంతీయ పార్టీలను తుడిచిపెట్టడం బిజెపికి పెద్ద విషయం కాకపోవచ్చు. ఎందుకంటే ప్రాంతీయ పార్టీలన్నీ అవినీతి ఊబిలో కూరుకుని పోయాయి. ఈ అవినీతే అస్త్రంగా మోడీ వాటిని దునుమాడే అవకాశం ఉంది. కాంగ్రెస్ బలపడడం కాంగ్రెస్‌కు మాత్రమే ముఖ్యం కాదు, మొత్తం ప్రజాస్వామ్యానికి, మన సమాజానికి కూడా ఎంతో ముఖ్యం అని గుర్తించాలి. కాంగ్రెస్ జీవన్మరణ సమస్య నెదుర్కొంటున్నదని స్పష్టంగా తెలుసు. ఇక ప్రస్తుతం ఓ ఎంపిగా మాత్రమే ఉన్న రాహుల్ షాడో అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. రాహుల్ నాయకత్వాన్ని ప్రశ్నించగల ధైర్యం కాంగ్రెస్ పార్టీలో



ఎవరికీ లేదు. కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ రాహిత్యాన్ని ఉల్లఘించినా పెద్దగా పట్టింపు ఉండదు. రెండు రకాలుగా నేతలను కాంగ్రెస్ అధిష్టానం పోషించడం అనాదిగా వస్తోంది. అందుకే అది అరాచక పార్టీగా పేరొందింది. అసమ్మతి లేకుండా గట్టిగా హెచ్చరికలు చేసిన దాఖలాలు లేదు. పార్టీలో నాయకులు అందరినీ కలుపుకుని విజయం వైపు నడిపించాలన్న ఆలోచన రాహుల్ ఉన్నట్లుగా కనిపించడం లేదు. గ్రూపులను ప్రోత్సహిస్తున్నారు. రాష్ట్రాల్లో అసమ్మతి నేతలు చెలరేగకుండా చూసుకోవాలి. ముందు పార్టీలో చిల్లర రాజకీయాలను తగ్గించుకోవాలి. కలసికట్టుగా పోరాడాలన్న కార్యాచరణ సిద్దం చేసుకోవాలి. అప్పుడే కాంగ్రెస్ కొంతయినా ప్రభావం చూపగలదు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 9-4-2025


# రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకుంటాం

## రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు.

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



క్రైమ్ మిర్రర్,మంగపేట: అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటల వివరాలను సేకరిస్తున్నామని, పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.మంగళవారం మండలంలోని నర్సింహసాగర్ గ్రామంలో అకాల వడగళ్ల వాన కారణంగా దెబ్బతిన్న పంటలను అదనపు కలెక్టర్ మహేందర్ జి తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పంట నష్టపోయిన రైతులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ నష్టపరిహారం అందే విషయంలో రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని, దెబ్బతిన్న పంటల వివరాలను సేకరించి వెంటనే తమకు అందజేయాలని సంబంధిత వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం దెబ్బతిన్న పంటల వివరాలను అందచేయాలని ఆదేశించడం జరిగిందని, నష్టపోయిన రైతుల వివరాలను సేకరిస్తున్నామని వివరించారు.అనంతరం మల్లూరులోని శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామీ దేవాలయంను కలెక్టర్ సందర్శించి,మే నెలలో జరుగనున్న బ్రహ్మోత్సవాలకు కావలసిన ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవీందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## కోదాడ ప్రభుత్వ హాస్పటల్ ను సందర్శించిన ఎమ్మెల్యే, కలెక్టర్

### వంద పడకల హాస్పిటల్ భావన నిర్మాణ పనులపై సమీక్ష సమావేశం

**కోదాడ ఏప్రిల్ 08 ( క్రైమ్ మిర్రర్):** కోదాడ: పట్టణంలోని స్థానిక ప్రభుత్వ హాస్పటల్ ను మంగళవారం కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి ,జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ సందర్శించారు ఈ సందర్భంగా హాస్పిటల్ లోని అన్ని వార్డులను కలియ తిరిగి అక్కడ పేషెంట్లకు అందుతున్న వైద్యం తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యశాల పరిసరాలను, 100 పడకల వైద్య శాల నిర్మాణం చేసే స్థలాన్ని పరిశీలించారు అలాగే 100 పడకల ఆసుపత్రి భవనం నిర్మాణం పనులపై కలెక్టర్, సంబంధిత అధికారులతో స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో డి సి హెచ్ ఎస్ వెంకటేశ్వరరావు, హాస్పటల్ సూపర్ డెంట్ దాశరథ, వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## నర్సాపూర్ పట్టణం లో కె ఏ కె హాస్పటల్ వద్ద ఉద్రిక్తత

### అవాంఛనీయ సంఘటన లు జరగకుండా హాస్పిటల్ వద్ద పోలీసులు బందోబస్తు

హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 08: మెదక్ జిల్లా నర్సాపూర్ పురపాలక పట్టణ కేంద్రంలో మెదక్ రోడ్ కు ఉన్న కె ఏ కె హాస్పిటల్ ల్లో తీవ్ర ఉద్రిక్తత నెలకోంది. శనివారం రోజున బైక్ ఆక్సిడెంట్ తో హాస్పటల్ లో చేరిన వెంకటేష్ గౌడ్ ను 24గంటలు తరువాత పరిస్థితి విషమించడం తో టెస్ట్ ల పేరా బయటకు పంపగా అనుమానం తలెత్తింది. గ్రహించన బాధితులు %వీచీ=% కు వెళ్లి పరీక్షలు చేయించగా పరిస్థితి విషమించి మృతి చెందారు. పోస్ట్ మార్టం అనంతరం బందువు లు శవం తో మంగళవారం నాడు హాస్పిటల్ వద్ద ఆందోళన చేసారు. బాధితుల హాస్పిటల్ యాజమాన్యంతొ చర్చలతో చర్చలు జరిపి ?. 4.5 లక్షలు నష్ట పరిహారం చెల్లించడానికి ఒప్పుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసారు.




# కన్న తండ్రిపై కసాయి కొడుకు దాడి

## నర్సాపూర్ పట్టణం లో కె ఏ కె హాస్పటల్ వద్ద ఉద్రిక్తత

## అవాంఛనీయ సంఘటన లు జరగకుండా హాస్పిటల్ వద్ద పోలీసులు బందోబస్తు

హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 08:లి సంగారెడ్డి జిల్లా హాత్నూర మండలం చింతల్ చెరు లొ అవమానియ ఘటన చోటుచేసుకుంది. పిల్లలను తల్లిదండ్రులు తమ రక్త మాంసాలు ముద్దగా మలిచి కని పెంచి ప్రయోజకులను చేస్తే బ్రతికి ఉండగానే వారికి నరకం పరిచయం చేస్తున్నారు. ఆస్తి కోసం తల్లిదండ్రుల పైనే హత్య యత్నం చేస్తున్నారు. కొంతమంది అయితే చంపేస్తున్నారు. వృధ్యాప్యం లొ వారిని కంటికి రెప్పలా కాపాడు కోవాల్సిన తల్లిదండ్రుల సంతానం ఆస్తి కొరకు వారినే హత్య చేస్తున్నారు. కొంత మంది అయితే తల్లిదండ్రులకు పట్టెడు బువ్వకూడ పెట్టడం లేదు. మరికొందరైతే రైతు బంధు ఎప్పుడు వస్తుంది. పెంక్షన్ ఎప్పుడు వస్తుందని కాపు కాచి తల్లిదండ్రుల నుండి గుంజు కుంటున్నారు. వృధ్యాప్యం లొ అండగా ఉండాల్సిన సంతానం తల్లిదండ్రులను చంపడం, కొట్టడం, తిట్టడం, మానసికంగా హింసించి వారికి నరక యాతన చూపిస్తున్నారు. ఇలాంటి దురదృష్ట మైన సంఘటన ఒకటి సంగారెడ్డి జిల్లాలోని హాత్నూర



మండలం, చింతల్ చెరు గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుడు జులూరి గణేష్ 65 సంవత్సరాల వృద్ధుడి పైన సొంత కొడుకు ఆస్తి కోసం దాడి చేశాడు. గణేష్ యొక్క మూడవ కుమారుడు నగేష్ ఆస్తి వివాదం కారణంగా తండ్రితో తరచూ గొడవ పడేవాడు. గతంలో పోలీస్ స్టేషన్ లొ పిర్యాదు చేసినా న్యాయం జరగలేదని బాధితుడు విలేకరులతో చెప్పాడు. మంగళవారం నాడు ఉదయం నగేష్ తండ్రితో గొడవపడి తుమ్మకట్టెతో, బండరాయితో తలపై కొట్టాడు. తల పగిలి, రక్తం కారడంతో తండ్రి కిందపడిపోయాడు. తేరుకున్న తర్వాత హాత్నూర పోలీస్ స్టేషన్ లొ పిర్యాదు చేశాడు. గతంలో పోలీసులు పట్టించుకోకపోవడం వల్లనే ఈ ఘటన జరిగిందని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇలాంటి దుర్మార్గమైన ఘటనలు జరుగకుండా తల్లిదండ్రులను కాపాడేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని సామాజిక వేత్తలు డిమాండ్ చేస్తున్నారు.పోలీసుల పోలీసులు వివరణ: ఇట్టి విషయం గురించి పోలీసులను వివరణ కోరగా గణేష్ అనే వృద్దున్ని కొడుకు కోడలు కొట్టినట్టు పిర్యాదు చేశారని ఆయనను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించామని చెప్పారు. విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హెడ్ కానిస్టేబుల్ వెంకట్ రెడ్డి చెప్పారు.

# విద్యార్థులకు అవగాహన కార్యక్రమం..



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మండలంలోని వట్టిపల్లి యూపిఎస్ పాఠశాలలోని నాలుగు, అయిదు, ఆరు, ఏడు తరగతుల విద్యార్థులకు ట్విన్నింగ్ ప్రోగ్రామ్ లో భాగంగా, విద్యార్థిని విద్యార్థులను, ఉపాధ్యాయులు జడ్పీహెచ్ఎస్ ఎర్రగండ్లపల్లి పాఠశాలను సందర్శించి, అక్కడి సైన్స్ ల్యాబ్ ను, డిజిటల్ క్లాసులను, లైబ్రరీని, తరగతి గదులను విద్యార్థులను పరిశీలింపజేశారు. పిడి వాసుదేవరావు విద్యార్థుల చేత ఆటలు ఆడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి బిట్టు శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాలతి, వట్టిపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్వాయి వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు మంజులత, బాలాజీ నాయక్, తదితరులు పాల్గొన్నారు.





## అన్ని కాలనీల అభివృద్ధికి కృషి చేస్తా

### బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి

**గండిపేట్(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్‌లోని అన్ని కాలనీల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని హైదర్షాకోట్ శాంతినగర్ ఫేస్%-%1 కాలనీ వాసులు మంగళవారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ సభ్యులు ఆయనను శాలువాలతో సత్కరించి షీల్డ్‌లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సంతోషిరాజిరెడ్డి, నాయకులు రాజిరెడ్డి, పి.వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎంజీఐటీలో ప్రారంభమైన రెండు రోజుల వర్క్‌షాప్



**గండిపేట్(క్రైం మిర్రర్):** మహాత్మగాంధీ ఇన్సిటిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో రెండు రోజుల వర్క్‌షాప్‌ను మంగళవారం ప్రారంభించారు. ఇంజనీరింగ్ సిమ్యులేషన్‌లో విద్యా పరిజ్ఞానం, ఆచరణాత్మక అనువర్తనాల మధ్య అంతరాన్ని తగ్గించడం లక్ష్యంగా ఈ నెల 8,9వ తేదీల్లో చివరి సంవత్సరం మెకానికల్ అండ్ మెకాట్రానిక్స్ విద్యార్థుల కోసం అన్‌సీస్‌పై రెండు రోజుల వర్క్‌షాప్‌ను ఆర్క్ ఇన్ఫోసొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి నిర్వహిస్తున్నారు. ఈ సెషన్‌ను ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.చంద్రమోహన్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుధాకర్‌రెడ్డి, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ కె.శిరీషాలు ప్రారంభించారు. అన్‌సిస్ అప్లికేషన్ ఇంజనీర్ చేతన్ పాటిల్, ఆర్క్ ఇన్ఫోసొల్యూషన్స్ అన్‌సిస్ సాఫ్ట్‌వేర్ ప్రాథమిక అంశాలు, వివిధ ఇంజనీరింగ్ రంగాలలో దాని అప్లికేషన్లు, ఆచరణాత్మక శిక్షణ మాడ్యూల్‌లను వివరించారు.

## మారుతి మరణం.. మనిషి వలె ఖననం..

మర్రిగూడ(క్రైమ్ మిర్రర్): మండలంలోని వట్టిపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తో చనిపోయిన కోతిని గ్రామస్థులు పవిత్రంగా పూజించి ఖననం చేశారు.. గ్రామస్తులు, యువకులు కలిసి చందాల రూపంలో కొంతమేరా డబ్బును సమకూర్చి, మానవ మరణం మాదిరిగానే డప్పు చెప్పుళ్లతో, ఊరేగించి గ్రామ పొలిమేరలో సమాధి చేసి వారి భక్తిని చాటుకున్నారు..



# పారిశుధ్య కార్మికులకు కాస్మొటిక్ కిట్ల పంపిణీ

## బాధ్యతగా పని చేస్తే మేము తోడుగా ఉంటాం

## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి





క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ: మున్సిపల్ పారిశుధ్య కార్మికులు తమ విధులు బాధ్యతగా నిర్వహిస్తే ప్రభుత్వం తమ వెన్నంటి ఉంటుందని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) హామీ ఇచ్చారు. సోమవారం మున్సిపల్ కార్మికులకు కాస్మొటిక్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఎల్ఆర్ మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా పారిశుధ్య కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తాను వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. కార్మికులు బాధ్యతతో విధులు నిర్వహించి పట్టణ పరిశుభ్రతకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తమకు చెందాల్సిన కాస్మొటిక్స్, పెండింగ్ జీతాలు, ఇతర బిల్లులను త్వరితగతిన మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అలాగే, పనుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బస్టాండ్, మార్కెట్, డాక్టర్స్ కాలనీ వంటి రద్దీ ప్రాంతాల్లో పరిశుభ్రత లోపించకూడదని స్పష్టం చేశారు. మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ మాట్లాడుతూ, 14 సంవత్సరాల తర్వాత ఎమ్మెల్యే సూచన మేరకు కాస్మొటిక్ కిట్ల పంపిణీ జరుగుతోందని తెలిపారు. అలాగే, 60 ఏళ్ల పైబడిన కార్మికులకు విరమణ ఇచ్చి, వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే సూచించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్, డీఎస్పీ కె. రాజశేఖర్ రాజు, డీఈఈ వెంకన్న, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఎండి. జాని, బాలు, ఆర్ఓ జి. జ్ఞానేశ్వరి, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, జాఫర్, కిరణ్, మున్సిపల్ సిబ్బంది, కార్మికులు, బీఎల్ఆర్ బ్రదర్స్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# తిరుమలగిరి సాగర్ మండలంలో అర్హులకు భూముల పంపిణీ

క్రైమ్ మిర్రర్,మిర్యాలగూడ :తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పైలట్ ప్రాజెక్టులో భాగంగా తిరుమలగిరి సాగర్ మండలాన్ని ఎంపిక చేసింది. ఈ నేపథ్యంలో మండలంలోని గ్రామాల్లో రెవెన్యూ మరియు సర్వే సిబ్బంది ఎంజాయ్‌మెంట్ సర్వే నిర్వహించారు. ఇందులో అర్హులైన రైతులను గ్రామాల వారీగా గుర్తించారు.అర్హులకు అసైన్‌మెంట్ పట్టాలు జారీ చేసేందుకు సోమవారం సబ్ కలెక్టరేట్ కార్యాలయంలో అసైన్‌మెంట్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కమిటీ చైర్మన్,నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి,కన్వీనర్ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, సభ్యులు డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ వై. శేఖర్ రెడ్డి హాజరయ్యారు.కమిటీ తిరుమలగిరి సాగర్ మండలంలోని 13 గ్రామాల్లో సుమారు 4,000 ఎకరాల ప్రభుత్వ భూమిని సేద్యం చేస్తున్న 4,500 మంది అర్హులకు అసైన్‌మెంట్ పట్టాలు జారీకి ఆమోదం తెలిపింది. త్వరలో ఈ పట్టాలను అందజేయనున్నట్లు జయవీర్ రెడ్డి వెల్లడించారు.ఇప్పటివరకు ధరణిలో నమోదు కాలేని పరేడ్, ఉడాఫా నెంబర్లను కూడా గుర్తించి ఆన్లైన్‌లోకి తీసుకురావడం జరిగిందని సబ్ కలెక్టర్ అమిత్ తెలిపారు. సమావేశంలో మండల తహశీల్దార్, పైలట్ ప్రాజెక్ట్ టీం లీడర్లు, డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు పాల్గొన్నారు.

# భవనం పైనుంచి జారిపడి మహిళా మృతి



చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: భవనంపై నుంచి జారిపడి మహిళా చనిపోయిన సంఘటన చౌటుప్పల్ మండలం లింగోటం గ్రామంలో చోటు చేసుకుంది. సిఐ మన్మథ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శివాలయ నగర్ కు చెందిన మల్లెవేని సుగుణమ్మ (50), రోజువారీ కూలీ పని చేసుకుంటా జీవనం సాగిస్తుంది. రోజు మాదిరిగానే పని కోసం లేబర్ మార్కెట్ కు వెళ్లగా చౌటుప్పల్ మండలం, పంతంగి గ్రామానికి చెందిన బోయ నరసింహ అనే వ్యక్తి ఆమెను మండలంలోని ఎస్. లింగోటం గ్రామంలోని ఉప్పు వెంకటేష్ కు సంబంధించిన భవన నిర్మాణ పనులకు తీసుకెళ్లారు. పనిలో భాగంగా ఆమె మొదటి అంతస్తుకు ఇసుకను తీసుకువెళుతుండగా, సుమారు 11:00 గంటల సమయంలో ఆమె పరంజా కూలిపోవడంతో మెట్ల నుండి పడిపోయింది. గోడ కూడా ఆమెపై పడిపోవడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను హుటా హుటన చౌటుప్పల్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఆమె అప్పటికే చనిపోయినట్లుగా డ్యూటీ డాక్టర్ నిర్ధారించారు. బోయ నరసింహ, ఇంటి యజమాని ఉప్పు వెంకటేష్ సరైన భద్రతా జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే తన తల్లి చనిపోయిందని మృతురాలి కుమారుడు మల్లెవేని మల్లేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మన్మథ కుమార్ తెలిపారు.

# ఉపాధి హామీ పనులు ఆకస్మిక తనిఖీ..

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను మంగళవారం అడిషనల్ పిడి నవీన్ కుమార్, ఎపిడి యామినిలు కలిసి ఖమ్మగూడ గ్రామంలో జరిగే పనులను పరిశీలించారు. అనంతరం లెంకలపల్లి గ్రామంలోని ల్యాండ్ లెవెలింగ్, నర్సరీ పనులను సందర్శించారు.. ఉన్నత అధికారులు రావటం ఫోటోలు దిగి వెళ్ళిపోవటం తప్ప, పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు, ప్రథమ చికిత్స పెట్టె, నీడను ఏర్పాటు చెయ్యటం లేదని, కనీస వేతనం పొందటం కోసం అవగాహన కార్యక్రమాల జాడే లేదని, ఎన్ని ఇకమతులు వచ్చినా కూలికి సరైన న్యాయం జరగటం లేదని కూలీలు చెప్పుకొస్తున్నారు.. ఉన్నత అధికారులు చొరవ తీసుకొని కూలీల హక్కులను పొందే విధంగా కృషి చెయ్యాలని కోరుతున్నారు.. ఈ కార్యక్రమంలో ఎంపిడివో మునయ్య, పంచాయతీ కార్యదర్శులు ఖమ్మగూడ, లెంకలపల్లి, టిఏలు, ఈసి వివేక్ ,ఫీల్డ్ అసిస్టెంట్ లు కూలీలు పాల్గొన్నారు..



# దేవలమ్మ నాగవరంలో ఘనంగా శ్రీ సీతారామచంద్రస్వామి రథోత్సవం



చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: శ్రీ కళ్యాణ రామయ్య వసంత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చౌటుప్పల్ మండలం, దేవలమ్మ నాగవరం గ్రామంలో మంగళవారం తెల్లవారు జామున మూడు గంటలకు హోమము, దిష్టికుంభం, రథోత్సవం, చిడతల కోలాటం ఘనంగా నిర్వహించారు. స్వామివారి రథాన్ని రంగురంగుల పూలతో అలంకరించి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా స్వామి వారి రథోత్సవం సాగింది. మహిళలు ఆటపాటలతో, కోలాటాల నృత్య ప్రదర్శనలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. గ్రామంలోని మహిళలు నివాళులతో స్వామివారికి ఘనస్వాగతం పలికారు. ఈ రథోత్సవం లో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వామివారికి కట్న కానుకలు సమర్పించుకున్నారు. అదేవిధంగా ఉదయం 10 గంటలకు స్వామివారి చక్రస్నానం వసంతోత్సవములు అనంతరం స్వామివారి మహా నివేదన హారతి మంత్రపుష్పం ఆశీర్వచనం శ్రీ స్వామి వారి తీర్థప్రసాద వినియోగం జరుపబడ్డాయని దేవాలయ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ గౌరవాధ్యక్షులు సురుగు శ్రీనివాస్ గౌడ్, జక్క యాదిరెడ్డి, గౌరవ సలహాదారులు రాసాల జంగయ్య, పన్నాల రాజు రెడ్డి, అధ్యక్షులు దాచేపల్లి మనోహర్ గుప్తా, ఉపాధ్యక్షులు బొమ్మ రాములు, ప్రధాన కార్యదర్శి డబ్బికార్ జ్ఞానేశ్వర్, సహాయ కార్యదర్శి వినుకొండ ఉపేంద్ర చారి, కోశాధికారి దోనూరు వెంకట్రామిరెడ్డి, సహాయ కోశాధికారి చక్క రంగారెడ్డి, కార్యవర్గ నిర్వహణ అధికారి జరుగు సాయికుమార్, యాదవ్, సంస్కృతి కార్యదర్శి డబ్బికార్ శ్రీకాంత్, బొమ్మ తిరుమలేష్, ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు బొడిగె మల్లేష్ గౌడ్, శ్రీనివాస్ అధ్యక్షులు సుర్కంటి అనుప రెడ్డి, ఉపాధ్యక్షులు రావుల శ్రీశైలం, బొమ్మ లింగస్వామి, ప్రధాన కార్యదర్శి వరకాంతం పద్మా రెడ్డి, నవీన్ రెడ్డి, సహాయ కార్యదర్శి అత్తాపురం రాజిరెడ్డి, రాచకొండ అజయ్ కుమార్ చారి, కోశాధికారి సోమ శ్రీను, బాల భక్త సమాజం గౌరవ అధ్యక్షులు ఓరుగంటి ధనరాజ్ గౌడ్, గౌరవ సలహాదారులు వినుకొండ నరసింహ చారి, అధ్యక్షులు పులిగిల్ల బాబు చారి, ఉపాధ్యక్షులు సిలువేరు సురేష్, ప్రధాన కార్యదర్శి సిలువేరు అరుణ్ కుమార్, సహాయ కార్యదర్శి భూసిరెడ్డి మధుసూదన్ రెడ్డి, కోశాధికారి కోయిగూర సాయిచరణ్ గౌడ్, సహాయ కోశాధికారి కొండ శివ, సాయి గౌడ్, ప్రచార కార్యదర్శి ఆదిమూలం సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు

# బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ వాల్ పోస్టర్ రిలీజ్ చేసిన అంబేద్కర్ సంఘం నాయకులు

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని పుట్టపహాడ్ గ్రామంలో ఈనెల 12 తారీఖున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ వాల్ పోస్టర్స్ ను చౌడపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పరిగి అశోక్ ఆధ్వర్యంలో మంగళవారం రిలీజ్ చేయడం జరిగింద. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ వాల్ పోస్టర్ రిలీజ్ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు బి.వెంకటేష్,చౌడపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి.అశోక్ కుమార్,చౌడపూర్ అంబేద్కర్ సంఘం సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రభు చేతుల మీదుగా వాల్ పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మాజీ సర్పంచ్ చెన్నయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు భరత్ కుమార్,యువ నాయకులు నషీర్,కుమ్మరి అంజయ్య, గోపాల్,నర్సింలు, వెంకటేష్, యాదయ్య,నవీన్, మల్లేష్, నర్సింలు, పోలు, పుట్టపహాడ్ గ్రామ దళిత యువశక్తి యువజన సంఘం కమిటీ సభ్యులు యువజన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






# ఉమ్మడి మండల ఆర్టిస్ట్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం లోని ఆందోళ్ మైసమ్మ దేవాలయంలో చౌటుప్పల్, నారాయణపురం మండల ఆర్టిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గ కమిటీ సమావేశాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర అధ్యక్షులు గాజుల శ్రీరామ్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కొమ్ము ప్రకాష్ విచ్చేశారు. వారి అధ్యక్షతన చౌటుప్పల్, నారాయణపురం మండల ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులుగా పోలోజు శ్రీనివాసా చారి (శ్రీరామ్‌ఆర్ట్స్), ఉపాధ్యక్షులుగా పోతులూరా చారి, ప్రధాన కార్యదర్శిగా కొమిరె వెంకటేశం, కోశాధికారిగా గుర్రం సంతోష్ కుమార్, సహాయ కార్యదర్శి గా కుక్కల వెంకటేశం, ప్రచార కార్యదర్శి గా మందుగుల శ్రీనివాస్, సభ్యులుగా మంచాల శ్రీనివాస్, జోర్క చక్రపాణి, దోర్నాల ప్రకాష్, జిల్లా రాము, భగవంత రెడ్డి, కిషోర్, వంశీరామ్, నాగరాజు లు ప్రమాణ స్వీకారం చేశారు.

# తాండూరు పరిగి ఎమ్మెల్యేలను అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ఆహ్వానించిన దళిత సంఘం నాయకులు




**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం పుట్టపాడు గ్రామంలో ఈనెల 12 తారీఖున దళిత యువశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు రావాలని తాండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిని పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డిని దళిత సంఘాల నాయకులు మంగళవారం హైదరాబాదులోని వారి యొక్క నివాసంలో కలిసి విగ్రహావిష్కరణ ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. విగ్రవిస్కరణకు తప్పకుండా వస్తానని వారు మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్ కుల్కచర్ల పిఏసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య,పరిగి బ్లాక్ టు అధ్యక్షులు కుల్కచర్ల మండల దళిత యువశక్తి యువజన సంఘం అధ్యక్షులు కర్రె భరత్ కుమార్,ప్రధాన కార్యదర్శి గుండుమల్ల నర్సింలు, శ్రీ హరినాథ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి గారు,మాజీ ఎంపీపీ వైస్ చైర్మన్ రాజశేఖర్ గౌడ్,పుట్టపాడు గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు డి.రాములు, కుల్కచర్ల మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నాగని వెంకట్రాములు, ఎమ్మార్పీఎస్ కుల్కచర్ల మండల మాజీ నాగని బిచ్చయ్య, దళిత యువశక్తి యువజన సంఘం కుల్కచర్ల గ్రామ అధ్యక్షులు జెట్టిగల వెంకటయ్య, సలహాదారులు,కరేగళ్ల కృష్ణ,డి వెంకట్,సిఎచ్.చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇంట్లో దొంగతనమై మూడు రోజులు గడుస్తున్న పోలీసులకు దొరకని దొంగలు

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని ఇప్పాయిపల్లి గ్రామంలో గత ఆదివారము ఏంకంటి బాలయ్య భార్య ఎంకంటి నర్సమ్మ ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో పట్టపగలు మిట్ట మధ్యాహ్నం దొంగలు ఇంట్లో చొరబడి ఆమెను స్క్రూ డ్రైవర్ తో పొడిచి గాయపరిచి ఆమె మెడలో ఉన్న మూడు తులాల బంగారాన్ని ఎత్తుకెళ్లారు. ఏంకంటి నర్సమ్మ భర్త ఏంకంటి బాలయ్య ఇంటిలోనికి వచ్చి చూడగా ఆమె తీవ్ర అస్వస్థతకు గురైన విషయం గమనించి ఆమె మెడలో ఉన్న మూడు తులాల పుస్తెలతాడు లేకపోవడంతో కుల్కచర్ల పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు ఎస్ఐ సిఐ వచ్చి చుట్టుపక్కల వారిని ఆరా తీశారు. అనుమానం ఉన్న వ్యక్తులను పోలీస్ స్టేషన్కు పిలిపించి వారి సమాచారం రాబట్టాలని సకల ప్రయత్నాలు చేసినా కూడా ఫలితం దక్కడం లేదని,మూడు రోజులు అవుతున్న చోరీకి పాల్పడిన దుండగులు దొరకకపోవడంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. గ్రామస్తులు రాత్రి వేళల్లో గ్రామంలో ఎవరి ఇంట్లో ఏమి జరుగుతుందో అని భయాందోళనలకు గురవుతున్నారు. దొంగల చేతిలో గాయాల పాలై హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఏంకంటి నర్సమ్మ నోరు విప్పితే కానీ దొంగలు దొరుకుతారని గ్రామంలో పలువురు గుసగుసలు వినిపిస్తున్నాయి. కావున పోలీసులు పకడ్బందీగా ఇంటరాగేషన్ చేసి చోరీకి పాల్పడిన వ్యక్తులను గుర్తించి గ్రామంలోని ప్రజలు భయభ్రాంతులకు గురి కాకుండా చూడాలని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.



# సోమ జగన్నాథం గుప్తా పరమపదనంపై వాసవి క్లబ్, ఆర్యవైశ్య మహాసభ నాయకుల సంఘీభావం

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ) :** రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ బాబుల్ రెడ్డి నగర్ మాజీ వార్డ్ మెంబర్ సోమ శ్రీనివాస్ గుప్తా తండ్రి సోమ జగన్నాథం గుప్తా గత మంగళవారం పరమపదించారు. ఈ శోకసమయంలో సోమ శ్రీనివాస్ గుప్తా ఇంటికి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం అధ్యక్షుడు ఇరుకుల రామకృష్ణ గుప్తా, ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు ఆగిరు వెంకటేష్ గుప్తా, ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి అర్థం లక్ష్మయ్య గుప్తా, వాసవి క్లబ్ వి 102 ఎ గవర్నర్ డాక్టర్ సరాబు అనంతం గుప్తా, వలకొండ విజయ్ కుమార్ గుప్తా, చిగుళ్లపల్లి సత్యనారాయణ గుప్తా, ఆకుతోట రవికుమార్ గుప్తా, సంబు సత్యనారాయణ గుప్తా తదితరులు విచ్చేసి మా కుటుంబాన్ని పరామర్శించారు. వారు సోమ జగన్నాథం గుప్తా కి నివాళి అర్పించారు. ఈ శోకసమయంలో మా కుటుంబానికి వారు అందించిన సానుభూతి మరియు మద్దతు కోసం మర్యాదపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు.

# వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను సందర్శించిన చింతల దామోదర్ రెడ్డి

చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: పిఏసిఎస్ చౌటుప్పల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు గుండ్ల బావి, పంతంగి, అంకిరెడ్డిగూడెం, ఎస్ లింగోటం, నేలపట్ల, మందోళ్ళగూడెం కేంద్రాలను సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి మంగళవారం సందర్శించారు. ఆయా కేంద్రాలలో రైతులకు పలు సూచనలు చేశారు. రైతులు తమ ధాన్యంలో తాలు, మట్టి పెడ్డలు, రాళ్లు లేకుండా చూసుకోవాలని తెలిపారు. అతి త్వరలో పిఏసిఎస్ చౌటుప్పల వరి ధాన్యం కేంద్రం ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి వై రమేష్ పాల్గొన్నారు.





# టి యు జేఏసీ చౌటుప్పల్ మండల ఉపాధ్యక్షులు గా ఈపూరి శేఖర్

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మండలం కుంట్లగూడెం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు ఈపూరి శేఖర్ ను తెలంగాణ జేఏసీ చౌటుప్పల్ మండల ఉపాధ్యక్షులుగా నియమిస్తూ నియామక పత్రాన్ని టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఉద్యమకారులను మోసం చేసిందని ఈ ప్రభుత్వం వచ్చి 16 నెలలు దాటిందని నేటి వరకు ఉద్యమకారుల ఊసే లేదని అన్నారు. జూన్ రెండు లోపు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే ప్రభుత్వం పై తిరుగుబాటు చేయడం ఖాయమని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు పబ్బు లక్ష్మయ్య, చీమకండ్ల శ్రీనివాస్, జోగు యాదయ్య, నరసింహా, రాజు తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ రూరల్ మైనారిటీ గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తు గడువు పొడిగింపు

## ప్రిన్సిపల్ సిహెచ్ బాలకృష్ణ



చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం గ్రామ పరిధిలో ఉన్న తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి 5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం హెచ్.ఈ.సి, సి.ఈ.సి గ్రూపులలో ప్రవేశాల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ బాలకృష్ణ మంగళవారం పత్రికకు ఇచ్చిన ప్రకటన ద్వారా తెలియజేశారు. ఇప్పటికే దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమై ఉండగా, ఇంకా అప్లై చేయని విద్యార్థులకు చివరి అవకాశంగా ఈ నెల 30వ తేది వరకు ప్రభుత్వం గడువును పెంచినట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్ బాలకృష్ణ తెలిపారు. మొదటగా దరఖాస్తు చేసిన మైనార్టీ విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు. అలాగే బ్యాక్ లాగ్ లో ఉన్న ఖాళీల కు కూడా అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మైనార్టీ గురుకుల పాఠశాలలో చదివిన విద్యార్థులు విద్య, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో మంచి ఫలితాలు సాధిస్తూ రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందారని తెలిపారు. గత విద్యా సంవత్సరంలో పది, ఇంటర్‌లో 100% ఫలితాలు సాధించడంతో పాటు, పూర్వ విద్యార్థులు దేశంలోని ప్రసిద్ధ విశ్వవిద్యాలయాల్లో ఉన్నత చదువులు కొనసాగిస్తున్నారని అన్నారు. పాఠశాలలో 3 ఎకరాల్లో విస్తరించిన ప్లే గ్రౌండ్, విద్యార్థులకు ఆర్వో ప్లాంట్ ద్వారా తాగునీటి సరఫరా, 400 మందికి సరిపోయే డార్మిటరీ, ఉచిత బోధన, భోజనం వంటి సదుపాయాలు ఎన్నో ఉన్నాయని తెలిపారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, జూనియర్ లెక్చరర్ల బోధనతో పాటు,ఉదయం నుండి రాత్రివరకు స్టడీ అవర్స్, టీచర్లు, కేర్ టేకర్ల పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. వివరాలకు 7995057989 సంప్రదించాలని కోరారు.

# తాగునీరు ఉపాధి హామీ పనులపై సమీక్ష

## యాదాద్రి అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) కె. గంగాధర్



చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం మంగళవారం ఎంపీడీవో సందీప్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశానికి యాదాద్రి అడిషనల్ కలెక్టర్ కె. గంగాధర్ హాజరై తాగునీరు, ఉపాధి హామీ పనుల పై స్థానిక చౌటుప్పల్ మండల పరిషత్ కార్యాలయంలో చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్ మున్సిపాలిటీ ప్రాంతాల పంచాయతీ కార్యదర్శులు, వార్డ్ ఆఫీసర్స్, ఉపాధిహామీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లతో మంగళవారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా చూసుకోవాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో ప్రజలతో మమేకమై ప్రతీ సమస్యను తెలుసుకొని పరిష్కరించాలని సూచించారు. ప్రస్తుతం గ్రామాల్లోని తాగునీటి బోర్లను పరిశీలించాలన్నారు. నల్లాల నుంచి నీరు వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పథకం పనుల వద్ద కూలీలకు మౌలిక వసతులను కల్పించాలన్నారు. కార్యదర్శులు సమయపాలన పాటించాలని ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. వేసవి ఎండల తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా మండలాల్లోని గ్రామాల్లో ఎక్కడ కూడా ప్రజలకు తాగు నీటి సమస్య తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో సందీప్ కుమార్, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వార్డ్ ఆఫీసర్స్, ఉపాధిహామీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు,
నియోజకవర్గం, మండలాలవారీగా
అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది
నెంబరుకు సంప్రదించగలరు.
93934 46188

## పవన్ తనయుడు త్వరగా కోలుకోవాలి

### సిఎం చంద్రబాబు సహా ప్రముఖుల సందేశం

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ లు స్పందించారు. సింగపూర్ లో మార్క్ శంకర్ చదువుతున్న స్కూల్లో జరిగిన అగ్ని ప్రమాద ఘటన ఆందోళన కలిగించిందని సిఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. గాయాలైన మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని, భగవంతుడిని ప్రార్థిస్తున్నానని బాబు తెలిపారు. సింగపూర్‌లో జరిగిన అగ్ని ప్రమాద ఘటనలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ గాయపడిన ఘటనపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఆ వార్త విని షాక్‌కు గురయ్యా. మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలి. క్లిష్ట సమయంలో పవన్ కుటుంబం ధైర్యంగా ఉండాలని ప్రార్థిస్తున్నానని లోకేశ్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. సింగపూర్‌లోని స్కూల్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో పవన్‌కల్యాణ్ కుమారుడు గాయపడ్డాడు. అతడి చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. మార్క్ శంకర్‌తో పాటు- పలువురు చిన్నారులు గాయపడగా వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్ సింగపూర్ వెళ్లనున్నారు. మార్క్ శంకర్ గాయపడడంపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆ చిన్నారి త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని కెటిఆర్ తన ట్విట్టర్ పేర్కొన్నారు. మార్క్ శంకర్‌కు గాయాలు కావడం బాధ కలిగించిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. త్వరగా కోలుకోవాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నానని బండి పేర్కొన్నారు. ఈ ఘటనపై ఇప్పటికే పలువురు రాజకీయ నేతలతో పాటు పలువురు సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా సంతాపం తెలుపుతున్నారు. ఆ చిన్నారి త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానట్లు పేర్కొన్నారు.

## సింగపూర్ స్కూల్‌లో అగ్నిప్రమాదం

### పవన్ తనయుడు మార్క్ శంకర్‌కు గాయాలు

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ గాయపడ్డాడు. సింగపూర్‌లోని స్కూల్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో అతడి చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. అతడితో పాటు పలువురు చిన్నారులు గాయపడగా వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈవిషయం తెలుసుకున్న పవన్ కల్యాణ్ సింగపూర్ వెళ్లనున్నారు. సింగపూర్‌లోని రివర్ వ్యాలీ షాప్‌హౌస్‌లో మంగళవారం ఉదయం 9.45 గంటలకు ఈ ఘటన చోటు-చేసుకుంది. ఈ భవనంలో చిన్నారులకు క్యాంప్ నిర్వహిస్తున్నారు. రెండు, మూడు అంతస్తుల్లో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న సింగపూర్ సివిల్ డిఫెన్స్ ఫోర్స్ ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టింది. భవనం లోపల చిక్కుకున్న వారిని రక్షించి రెస్క్యూ సిబ్బంది బయటకు తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో 15 మంది చిన్నారులు సహా 19 మంది గాయపడ్డారు. వీరిని స్థానిక ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. చికిత్స పొందుతూ అందులో ఓ చిన్నారి ప్రాణాలు కోల్పోయినట్లు- సింగపూర్ మీడియా కథనాలు వెల్లడించాయి. పవన్ కుమారుడు మార్క్ శంకర్ చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లడంతో అస్వస్థతకు గురయ్యాడు. ప్రస్తుతం అతడికి ఆసుపత్రిలో చికిత్స అందుతోంది. ఈ ఘటనకు గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు- అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం పవన్ అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటనలో ఉన్నారు. కార్యక్రమాలను రద్దు చేసుకొని సింగపూర్ వెళ్లాలని పార్టీ నేతలు ఆయనకు సూచించారు. ఇచ్చినమాట ప్రకారం గిరిజనులను కలిసి వెళ్తానని పవన్ చెప్పారు. మంగళవారం ప్రారంభించాల్సిన అభివృద్ధి కార్యక్రమాలకు ఏర్పాట్లు చేసినందున వాటిని పూర్తిచేసి వెళ్తానన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటన ముగిసిన తర్వాత పవన్ సింగపూర్ వెళ్లనున్నారు.

## పులివెందుల టీడీపీలో నేతల మధ్య వర్గపోరు

### మంత్రి సవిత ముందే బాహాబీకి దిగిన నేతలు

**కడప,(క్రైమ్ మిర్రర్):** పులివెందుల టిడిపిలో విభేదాలు భగ్గుమన్నాయి. మంత్రి సవిత ముందే నేతలు బాహాబాహీకి దిగారు. జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ నేపథ్యంలో పులివెందుల టీడీపీలో విభేదాలు భగ్గు మన్నాయి. పార్టీ ఇన్చార్జ్ బీటెక్ రవి, టీడీపీ ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డిల మధ్య చాలాకాలంగా ఆధిపత్య పోరు నడుస్తోంది. ఈ క్రమంలో మంగవారం జరిగిన టీడీపీ విస్తృతస్థాయి సమావేశంలో ఇరువర్గాలకు చెందినవారు బాహా బాహీకి దిగారు. మంత్రి సవిత సమిక్షలో బీటెక్ రవి, రాంగోపాల్ రెడ్డి వర్గీయులు వివాదానికి దిగారు. వేదికపై కూర్చునేందుకు ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి వెళ్లారు. దీంతో ఆయన వేదికపై ఉండ కూడదని బీటెక్ రవి వర్గీయులు గొడవకు దిగారు. రాంగోపాల్ రెడ్డి కిందికి దిగిపోవాలని నినాదాలు చేశారు. నియోజకవర్గంపై తామే ఆధిపత్యం చెలాయిం చాలని ఇరువర్గాల వారు గొడవకు దిగారు. ఈ క్రమంలో పోలీసులు జోక్యం చేసుకుని ఇరువర్గాలకు సర్ది చెప్పడంతో సర్వసభ్య సమావేశం యధావిధిగా కొనసాగింది. కాగా రాష్ట్రంలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత పార్టీని క్షేత్రస్థాయిలో సంస్థాగతంగా నిర్మించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన చేస్తున్నారు. అందుకే ప్రభుత్వ పాలన, పార్టీ కార్యక్రమాలు రెండింటికి సమాన ప్రాధాన్యత ఇవ్వాలని పార్టీ నేతలకు సూచించారు. అయితే పులివెందుల టీడీపీలో నేతల మధ్య వర్గపోరు తారాస్థాయికి చేరుకుంది. టీ-డీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, టీ-డీపీ ఇన్‌ఛార్జ్ బీటెక్ రవి వర్గాల మధ్య గత కొద్ది నెలలుగా ఆధిపత్య పోరు జరుగుతోంది. ఇసుక -టె-ండర్లు, రేషన్ డీలర్ల పోస్టుల విషయంలో విభేదాలు బయట పడ్డాయి. ఇసుక -టె-ండర్ల తమ వారికే దక్కాలని, మరెవ్వరికీ ఇసుక టెండర్లు రావొద్దని రవి వర్గీయులు కలక్టరేట్‌లో హడావుడి చేశారు. అది మరకముందే, రేషన్ డీలర్ల పోస్టులు తమ వర్గీయులకే దక్కాలని, మరెవ్వరినీ పరీక్షకు అనుమతించొద్దని రవి వర్గం రాద్ధాంతం చేసింది. దీంతో రాంగోపాల్ రెడ్డి, రవి వర్గాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. ఇలాగైతే పార్టీని సంస్థాగతంగా నిర్మించడం సాధ్యం కాదని టీ-డీపీ కార్యకర్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నేతల మధ్య సఖ్యత లేకపోతే పార్టీ బలోపేతం ఎలా అవుతుందని పలువురు కార్యకర్తలు అంటు-న్నారు.

## రాష్ట్రంలో బీహార్ తరహా పరిస్థితులు

### పూర్తిగా దిగజారిన శాంతిభద్రతలు

### రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది.

### రాప్తాడులోలింగమ్య కుటుంబానికి జగన్ పరామర్శ

**అనంపతురం,(క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో బీహార్ తరహా పరిస్థితులు కనిపిస్తున్నాయని వైసీపీ అధినేత వైఎస్ జగన్ సంచనల ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు, శాంతిభద్రతలు దిగజారాయి.. మొత్తం రెడ్‌బుక్ పరిపాలన నడుస్తోందని మండిపడ్డారు. చంద్రబాబు ఎంత భయపెట్టినా.. ప్రలోభాలు పెట్టినా ఎంపీపీ ఎన్నికల్లో వైసీపీ గెలిచింది.. అయితే, వైసీపీ గెలిచినచోట్ల చంద్రబాబు హింసను ప్రోత్సహిస్తున్నా రని ఆరోపించారు.రాప్తాడు నియోజకవర్గం పాపిరెడ్డిపల్లికి వెళ్లిన మాజీ సీఎం వైఎస్ జగన్.. ఇటీవల హత్యకు గురైన వైసీపీ నేత కురుబ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించారు.. అసలు ఏం జరిగింది.. ఎంత మంది వచ్చారు.. ఎవరెవరిపై దాడి చేశారు.. లాంటి విషయాలపై ఆరా తీశారు.. లింగమయ్య కుటుంబాన్ని ఓదార్చారు.. పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని లింగమయ్య కుటుంబానికి భరోసా ఇచ్చారు.. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ సర్కార్‌పై సంచలన ఆరోపణలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ అడుగడుగునా దౌర్జన్యాలకు పాల్పడ్డారు.. రాప్తాడులో జరిగిన ఘటన బాధాకరం అన్నారు.

# ట్రంప్ తీరుపై సర్వత్రా నిరసనలు

### దేశాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టారు

### ప్రముఖ ఆర్థికవేత్తల విమర్శలు

**వాషింగ్టన్,(క్రైమ్ మిర్రర్):** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధానాలపై విదేశాల్లోనే కాదు.స్వదేశంలోనూ తీవ్రవిమర్శలు వస్తున్నాయి. ఇప్పటికే అమెరికాలో పలు నగరాల్లో ప్రజలు వీధుల్లోకి వచ్చి ప్రదర్శనలు చేసారు. ట్రంప్ తీరుతో దేశీయ ఆర్థిక రంగం కుదేలవుతుందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. అలాగే ప్రపంచ దేశాలపై ప్రకటించిన ప్రతీకార సుంకాల ప్రభావంతో దేశంలో ద్రవ్యోల్బణం పెరగడంతోపాటు.. ఆర్థిక మాంద్యం వచ్చే ప్రమాదం ఉందని విమర్శలు చెలరేగాయి. భారీగా అసంబద్ధమైన టారిఫ్‌లను విధించి.. ప్రపంచం మొత్తంపై ఆర్థికయుద్ధం ప్రకటించారు. వాణిజ్య భాగస్వామిగా, మార్కెట్‌గా, పెట్టుబడులకు అనుకూలంగా మన దేశంపై ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీసేలా ముందుకువెళుతున్నారని విమర్శలు వస్తున్నాయి. టారిఫ్‌ల పాలసీ పెట్టుబడులు ఆపేలా, వినియోగదారులు వ్యయాలు నిలిపేసేలా, అమెరికా ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఇవి సాగుతున్నాయని అక్మెన్ అభిప్రాయపడ్డారు.ఇవి పెడదారి పట్టకుండా చూసుకోవాల్సి ఉంది. ఆర్థికమాంద్యం ప్రమాదం ఉందని జేపీ మోర్గాన్ సీఈవో జెమి డిమోన్ తాజాగా అభిప్రాయపడ్డారు. ఆయన వాటాదారులకు విడుదల చేసిన వార్షిక లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. భారత్ వంటి దేశాలను తన దారిలోకి తెచ్చుకొనేకంటే..



వాటితో సన్నిహిత సంబంధాలను పెంచుకోవాలని ఆయన సూచించారు. ఇక భారత్ వంటి నాన్ అలైన్ దేశాల విషయంలో అమెరికానే స్నేహహస్తం చాచి సన్నిహిత సంబంధాలు ఏర్పర్చుకోవాలన్నారు. కీలక వాణిజ్య భాగస్వాములతో లోతైన వాణిజ్య సంబంధాలు కలిగి ఆర్థిక, భౌగోళిక రాజకీయ పరంగా మంచింది. అమెరికా కూటమిలో భాగస్వాములు కాకుండా ఉన్న నాన్ అలైన్ దేశాలైన భారత్, బ్రెజిల్ వంటి వాటితో సన్నిహితంగా ఉండాలి. వారికి వాణిజ్యం, పెట్టుబడుల్లో అమెరికా స్నేహహస్తం అందించాలని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో విధించిన టారిఫ్‌లు ద్రవ్యోల్బణాన్ని పెంచొచ్చు. అది ఆర్థికమాంద్యానికి దారితీయడానికి చాలా అవకాశాలున్నాయి. ఆర్థిక వ్యవస్థ చెప్పుకోదగ్గ స్థాయిలో కుదుపులకు లోనవుతుంది. ఇందులో పన్ను సంస్కరణలు, డీ

రెగ్యులేషన్లకు దారితీయడం సానుకూల అంశాలైతే.. పన్ను, వాణిజ్యయుద్ధం, ఏమాత్రం తగ్గుముఖం పట్టని ద్ర్యవోల్బణం, ఆర్థిక లోటు-, ఆస్తుల విలువల గణనీయంగా పెరగడం, అస్థిరత వంటివి ప్రతికూలాంశాలుగా ఆయన విశ్లేషించారు. పన్నుల పెంపు వల్ల దిగుమతి చేసుకొనే వస్తువులే కాదు.. దేశీయంగా తయారైన వాటి ధరలు కూడా పెరుగుతాయన్నారు. ఇవి స్వల్పకాలం కనపడతాయి. ముఖ్యంగా దేశీయ ఉత్పత్తుల ఇన్‌పుట్ ధరలు, డిమాండ్ రెండూ పెరుగుతాయని వెల్లడించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు అతిపెద్ద మద్దతుదారుగా నిలిచిన సంపన్నుడు బిల్ అక్మెన్ కూడా టారిఫ్‌లను తప్పుపట్టారు. ట్రంప్ విధానాలు వాణిజ్య భాగస్వామిగా అమెరికాపై మిత్ర దేశాలకు ఉన్న నమ్మకాన్ని ఇవి దెబ్బతీస్తాయన్నారు. దీనికి ట్రంప్ కార్యవర్గం టారిఫ్‌లను గణించడానికి ఎంచుకొన్న మార్గం కూడా తప్పని వెల్లడించారు. తప్పుడు లెక్కల కారణంగా ప్రపంచ ఆర్థికవ్యవస్థను కిందకు లాగుతున్నారని మండిపడ్డారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వ్యాపార దిగ్గజాల విశ్వాసాన్ని ట్రంప్ కోల్పోయారు. ఆయన్ను నమ్మిన దేశం, ప్రజలు తీవ్రమైన ప్రతికూల ప్రభావాన్ని ఎదుర్కొంటారు. ఇందుకోసం కాదు ఆయనకు ఓటేసిందని గుర్తించాలని హెచ్చరిస్తున్నారు.

## వల్లభనేని వంశీకి మరోమారు రిమాండ్ పొడిగింపు

### 22వ తేదీ వరకు రిమాండ్ పొడిగిస్తూ ఆదేశాలు

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీమోహన్‌కు న్యాయస్థానం మరోసారి రిమాండ్ పొడిగించింది అతని కస్టడీ ముగియడంతో మంగళవారం పోలీసులు ఎస్సీ ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయస్థానం ముందు హాజరు పరిచారు. విచారణ జరిపిన కోర్టు ఈనెల 22వ తేదీ వరకు రిమాండ్ పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసుతో పాటు టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వల్లభనేని వంశీ రిమాండ్ ఖైదీగా ఉన్న విషయం తెలిసిందే. ఈ కేసులో ఇంకా అరెస్టు కావలసిన ప్రధాన నిందితుల్లో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ముఖ్య అనుచరుడు కొమ్మా కోటేశ్వరరావు అలియాస్ కోట్లు ఒకరు. అతడితోపాటు మరి కొంతమంది విదేశాల్లో ఉన్నారని పోలీసులకు సమాచారం అందింది.ఈ కేసులో మొత్తం 12 మంది నిందితులు ఉండగా.. వంశీ, వెలినేని శివరామకృష్ణ ప్రసాద్, గంటా వీర్రాజు, నిమ్మ చలపతి, వేల్పూరు వంశీబాబులను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం వాళ్లంతా విజయవాడలోని జిల్లా జైల్లో ఉన్నారు. ఏ-5గా ఉన్న ఓలుపల్లి మోహన రంగారావు అలియాస్ రంగాను గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి వ్యవహారంలో సీఐడీ పోలీసులు అరెస్టు చేశారు. అతడిని కిడ్నాప్ కేసులో పీటీ వారెంటుపై కోర్టులో హాజరుపరచడానికి పోలీసులు రంగం సిద్ధం



చేశారు. ఈ కేసులో రంగాతోపాటు కోట్లుదీ సమాన పాత్ర. సత్యవర్ధన్‌కు సంబంధించిన మొత్తం సమాచారాన్ని కోట్లే సేకరించి రంగాతో పంచుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వంశీని అరెస్టు చేసిన మరుక్షణమే ఇద్దరూ ఊరు దాటేశారు. రంగా ఇటీవల ఏలూరులో సీఐడీ బృందానికి దొరికిపోయాడు. మిగతా ఆరుగురిలో విశాఖకు చెందిన ఇద్దరు నిందితులు శ్రీకాకుళం వైపు పారిపోయినట్లు పోలీసులు గుర్తించారు. నేపాల్లో తలదాచుకున్న కోట్లు-, మరో ముగ్గురు.. అక్కడి నుంచే సన్నిహితులకు ఫోన్ చేసి కేసు విషయాలను, పోలీసుల కదలికలను తెలుసుకుంటున్నట్లు సమాచారం. పక్కా వివరాలు అందగానే అరెస్టు చేసేందుకు పోలీసులు సిద్దంగా ఉన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

## పోర్చుగల్ పర్యటనలో రాష్ట్రపతి ముర్ము

**లిస్బన్,(క్రైమ్ మిర్రర్):** పోర్చుగల్- భారత్ ద్వైపాక్షిక సంబంధాలు 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్నాయి. ఈ సందర్భంగా భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము పోర్చుగల్ పర్యటనకు వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా పోర్చుగల్ అధ్యక్షుడు మార్సెలో రెబెలో డి సౌసా సోమవారం సాయంత్రం లిస్బన్‌లోని పలాసియో డా అజుడాలో విందు ఏర్పాటు-చేశారు. ఈ విందుకు ద్రౌపది ముర్ము మాజరయ్యారు. ఈ విషయాన్ని రాష్ట్రపతి భవన్ వెల్లడించింది. ఈ సందర్భంగా 'పోర్చుగల్ - భారత్ ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలకు 50 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో ఇరు దేశాలు విభిన్న రంగాలలో సహకరించుకుంటూ డైనమిక్ భాగస్వామంగా పరిణామం చెందేందుకు దృఢంగా ఉన్నాయి అని ముర్ము నొక్కి చెప్పారు.



# రెండోరోజూ కొనసాగిన పవన్ పర్యటన

### కేరళ తరహాలో అరకు అభివృద్ధికి హామీ

### మోడల్ పర్యాటక కేంద్రంగా కురిడి గ్రామం

**అరకు,(క్రైమ్ మిర్రర్):** కేరళ తరహాలో అరకు ప్రాంతాన్ని హోంటూరిజం పేరిట అభివృద్ధి చేస్తామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. కురిడి గ్రామాన్ని మోడల్ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దు తామని చెప్పారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో రెండోరోజు ఆయన పర్యటన కొనసాగింది. డుంబ్రిగుడ మండలం కురిడిలోని భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామికి పవన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గిరిజనుల కోరిక మేరకు గ్రామాన్ని ఆయన సందర్శించారు. అనంతరం నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో పవన్ పాల్గొన్నారు. గ్రామ దేవతల ఆలయాలను అభివృద్ధి చేసి స్థానికులకు ఉపాధి కల్పిస్తామన్నారు. ఉపాధి హామీ



పథకంలో భాగంగా ఉద్యాన పంటల మొక్కలను అందజేస్తామని చెప్పారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, పర్యాటకశాఖ సంయుక్త కార్యాచరణతో గ్రామంలో ప్రకృతి వ్యవసాయం, పర్యాటకానికి ప్రోత్సాహకాలు కల్పిస్తామన్నారు. కురిడి గ్రామ అభివృద్ధికి పవన్ తన సొంత నిధుల నుంచి రూ. 5లక్షలు ప్రకటించారు. అడవి తల్లి బాట పేరుతో గిరిజన గ్రామాల్లో డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ పర్యటిస్తున్న విషయం తెలిసిందే. గిరిజన గ్రామాల్లో పూర్తి స్థాయి రోడ్ల అభివృద్ధికి పవన్ చొరవతో అడుగులు పడుతున్నాయి. కాగా ఈ పర్యటనలో వాలంటీ-ర్లు పవన్ కళ్యాణ్ ను కలిశారు. తమ సమస్యలకు పరిష్కారం చూపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వాలంటీర్ వ్యవస్థపై డిప్యూటీ సీఎం సంచలన వ్యాఖ్యలు చేశారు. మీరు ఏ విభాగం కిందకు వస్తారో.. జీతాలు ఎలా ఇచ్చారో చెప్పకుండానే వైసీపీ ప్రభుత్వం మిమ్మల్ని వంచించిందని చెప్పారు. వాలెంటీర్ అనే పదానికి అర్థం ఏంటో కూడా తెలియదు.. ఆ విధంగా గత ప్రభుత్వం మోసం చేసింది.. అనేక సార్లు వాంటర్లపై చర్చించాం.. మరోసారి కేబినెట్ దృష్టికి తీసుకుని వెళతాను.. వాలంటీర్లను కొనసాగిస్తామని చెప్పాం.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.